## సామాజిక స్థితిగతులకు దర్పణం శ్రీగీతం
### ఆచార్య కొలకలూరి ఇనాక్

నాంపల్లి, జనవరి 21 ప్రభాతవార్త : ప్రముఖ రచయిత నక్షత్రం వేణుగోపాల్ రచించిన శ్రీగీతం రాయలసీమ సామాజిక స్థితిగ తులు, రాజకీయాలకు దర్పణంగా నిలుస్తుందని నేడు రవీంద్ర భారతిలో నిర్వహించిన ఆయన పుస్తకావిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, పద్మశ్రీ ఆచార్య కొలుకలూరి ఇనాక్ శ్రీగీతం పుస్త కాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తూ అన్నారు. వేణుగోపాల్ భవిష్యత్తు లో తెలంగాణ ఉద్యమ కళాకారులు, కవుల గురించి కూడా రచనలు చేయాలని మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరి గౌరీశంకర్ సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం ఓఎస్డి, ముఖ్య సల హాదారు దేశపతి శ్రీనివాస్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పసు నూరి రవీందర్, బండారు పుష్పలత పాల్గొని ప్రసంగించారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి

చార్మినార్, జనవరి 21 ప్రభాతవార్త : అనుమానస్పద స్థితిలో ఓ మహిళా మృతి చెందిన సంఘటన హుస్సేనీ ఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మహ్మద్ ఫర్వీన్ (50) అవివాహిత. షాగంజ్‌లో ఉన్న తన నివాసంలో ఫర్వీన్ మాత్రమే ఉంటున్నది. ఇంటి నుంచి దుర్వాసన రావటంతో శనివారం కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా ఫర్వీన్ బాత్ రూమ్‌లో చని పోయి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఫర్వీన్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



హైదరాబాద్ వార్త

# ప్రమోషన్లలో ఆలస్యమెందుకు..?

## నిరాశలో పోలీసు విభాగంలోని కానిస్టేబుళ్లు, ఎస్, సిఐలు

గోషామహల్, జనవరి 21 ప్రభాతవార్త: ప్రభుత్వ విభాగాల కంటే పోలీసు విభాగంలో క్రమ శిక్షణకు పోలీసు విభాగం ప్రత్యేకం.. ఎందుకంటే 24గంటల పాటు శాంతి భద్రతలను కాపాడుతున్న పోలీసులకు కానిస్టేబుల్ నుంచి మొదలుకుని ఎస్ఐలు,సిఐలకు ఇప్పటి వరకు కొంతమందికి ప్రమోషన్లు రాకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పోస్టులతోపాటు వివిధ విభాగాలల్లో కానిస్టేబుళ్లు, ఎస్ఐలు, సిఐలు డిప్యూటేషన్లపై విధులను నిర్వహిస్తున్నారు. 1983,84 కానిస్టేబుళ్లలో కొందరికి ఎ.ఎస్.ఐ నుంచి ఎస్ఐగా ప్రమోషన్లు పొందారు. మరికొందరికి ఎ.ఎస్.ఐలకు ఎస్ఐలుగా ప్రమోషన్లు ఇవ్వకుండా నిలిపి వేసినట్లు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఎ.ఎస్.ఐలకు మూడు నెలలపాటు శిక్షణ ఇచ్చినట్లు ప్రమోషన్ రాని వారు ఆవేధనతో తెలిపారు. తమ బ్యాచ్ వారికి ఎస్ఐలుగా ప్రమోషన్లు ఇచ్చారు. మకేందుకు ఇవ్వడ లేదో అర్థం కావడంలేదని వాపోతున్నారు. కాని 1983,84 బ్యాచ్ వారికి ఎందుకు ఎస్ఐలుగా ప్రమోషన్లు ఇవ్వడంలేదని తీవ్ర ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఏమంటే క్రమశిక్షణ విభాగం కావడంతో ఉన్నతాధికారులకు తెలిసినప్పటికి ప్రమోషన్లు ఇవ్వడంలేదన్నారు. పలు పోలీస్‌షన్లలో ఎ.ఎస్.ఐలుగానే విధులను నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని 80 పైగా ఉన్న ఎ.ఎస్.ఐలకు ఎస్ఐలుగా పదోన్నతి కల్పించేందుకుగా ఇటీవల డిజిపి కార్యాలయం నుంచి నగర పోలీస్ కమిషనర్ కార్యాలయానికి ఎ.ఎస్.ఐలకు ఎస్ఐగా ప్రమోషన్లు ఇచ్చేందుకుగాను వారిపై ఎలాంటి కేసులు ఉన్నాయా లేదా అని విచారణ జరిపి నివేధికను అందించాలని డిజిపి కార్యాలయం నుంచి నగర పోలీస్ కమీషనర్ కార్యాలయానికి ఆదేశాలతోపాటు జాబితాను పంపించి దాదాపు నెల రోజులవుతున్నప్పటికి వారిపై కేసులు ఉన్నాయా లేదా నివేధిక పంపించకుండా ఆలస్వతం ప్రదర్శిస్తుందని తెలిసింది. ముఖ్యంగా ఎసిబి కేసులు ఉన్నాయా తెలుసుకుని పంపించాల్సింది ఉంది. మిగతా సైబర్‌బాద్ కమీషనరేట్, సంగారెడ్డి పోలీసు విభాగాలకు చెందిన ఎ.ఎస్.ఐ నుంచి ఎస్ఐ జాబితాకు సంబంధించిన నివేధిక కూడా పంపించినట్లు తెలిపారు. కాని హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ సంబంధించిన ఎ.ఎస్.ఐ నుంచి ఎస్ఐ జాబితాను డిజిపి కార్యాలయానికి ఎందుకు పంపించడం లేదని ఎస్ఐ ప్రమోషన్లు పొందిన వారు వాపోతున్నారు. తొందరంగా నివేధికను డిజిపి కార్యాలయానికి పంపిస్తే వారికి ఎస్ఐగా ప్రమోషన్లు పొందిన తరువాత ఆయా పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐలుగా లేని వారి స్థానంలో వారికి భర్తీ చేయడం ద్వారా కొంత వరకైనా పని వత్తిడి తగ్గుతుంది. నగర పోలీస్ కమిషనర్ సివి.ఆనంద్ ప్రత్యేక చర్యలు తీసుకుని నివేధిక అందించే విధంగా ఆదేశాలు జారీచేసి తమకు ఎస్ఐలుగా భర్తీ చేయాలని కోరుతున్నారు.

# డెక్కన్‌మాల్ కూల్చివేతకు రంగం సిద్ధం

- మరో నివేదిక వచ్చాక భవనం కూల్చివేత పనులు ప్రారంభం
- మాలిక్ డిమాలిషింగ్ సంస్థకు దక్కన్ మాల్ కూల్చివేతల పనుల అప్పగింత
- మూడవ రోజు ఫోమ్‌తో భవనంలోని చిన్న మంటలను పూర్తిగా ఆర్పే ప్రయత్నం
- పూర్తిగా చల్లబడిన తరువాత మిగిలిన పనులు షురూ





బిల్డింగును పరిశీలిస్తున్న మంత్రి తలసాని, జిహెచ్ఎంసి కమిషనర్, కాలిన ప్రాంతాలలో ఫైర్ ఇంజన్‌తో వేడిని ఆర్పుతున్న సిబ్బంది



బేగంపేట జనవరి 21, ప్రభాతవార్త : హైదరాబాద్ నగరం నడిబొడ్డున గడచిన మూడు రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమా దం ఘటన అలజడి రేపింది. సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట డివిజన్ నల్లగుట్ట మినిస్టర్ రోడ్డులో గురువారం ఉదయం 11గంటల సమయంలో దక్కన్‌స్పోర్ట్స్ నైట్‌వేర్ మాల్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న విషయం పాఠకులకు విధితమే. అయితే నగరం నడిబొడ్డున వ్యాపార, వాణిజ్య కేంద్ర మైన సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట పరిధిలో చోటు చేసుకున్న ఈ ఘటన వ్యాపార వాణిజ్య వర్గాలతో పాటు సామాన్యులకు తీవ్ర ఆందోళనకు గురిచేసింది. సికింద్రాబాద్, రాంగోపాల్‌పేట, మినిస్టర్ రోడ్డు, రాణిగంజ్, మహంకాళీ, ఈ ప్రాంతాలు అన్ని వ్యాపార వాణిజ్య రంగాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉంటాయి. ఇలాంటి ప్రాంతంలో మూడు రోజుల క్రితం ఒక భవనంలో అంటుకున్న మంటలు శనివారం నాటికి కొనసాగుతుండటంపై తీవ్ర భయాందోళ ణలు వ్యక్తం అవుతున్నాయి. అధునాతనమైన టెక్నాలజీ అందుబాటులో ఉన్న ఇలాంటి రోజుల్లో ఓ భవనంలో అంటుకున్న మంటలను ఆర్పివేసేందుకు మూడు రోజుల సమయం పట్టడం అధికారుల నిర్లక్ష్యమా.. లేక ఇంకేమిటి అన్న సందేహాలు కూడా వ్యక్త మవుతున్నాయి. సికింద్రాబాద్ ప్రాంతంలో ఇలాంటి ఘటనలు జరిగిన సమయంలో ప్రాణనష్టం కూడా జరుగుతుండటం మరింత ఆందోళనకు గురిచేస్తుంది. ప్రతి ఏటా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు ప్రమాదాల నివారణ కోసం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంలో ఘోరంగా వైఫల్యం చెందుతున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

**మాల్ నిర్మాణం అంతా అలక్ష్యమే..** ప్రమాదం జరిగిన దక్కన్ స్పోర్ట్స్ నైట్‌వేర్ మాల్ భవనం మంటల ధాటికి పూర్తిగా దెబ్బతింది. ఈ భవనాన్ని శుక్రవారం పరిశీలించిన ఎన్ఐటీ వరంగల్ సంచాలకులు రమణారావు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, క్లూస్ టీం, విద్యుత్ శాఖాధికారులతో కలిసి భవనాన్ని పరిశీలించారు. ఆ సమయంలో భవనంలో చిన్న మంటలతో పాటు పొగ వస్తుండటంతో స్కైలిఫ్ట్ సాయంతో ఆయన భవనాన్ని పరిశీలించారు. అనంతరం డ్రోన్ సహాయంతో భవన నాణ్యతను పరిక్షించారు. భవనంలోని అన్ని అంతస్తుల స్లాబులు, గోడలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. ముఖ్యంగా 2,3అంతస్తుల స్లాబులు పూర్తిగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. ఏ సమయంలోనైనా భవనం కూలిపోయే ప్రమాదం ఉందంటూ గతంలో లాగా భవనం ఉపయోగ పడదంటూ ఆయన వెల్లడించారు. ఈ భవనం నిర్మాణంలోనూ ఎక్కడా నిబంధనలు పాటించకపోవడం, అనుమతి జి ప్లస్ 4 తీసుకుని అదనంగా మరో 2 అంతస్తులు నిర్మించడం భవనానికి పెద్ద మైనస్‌గా అధికారులు పేర్కొన్నారు. భవనంలోని అంతస్తులకు 2మెట్ల మార్గాలు ఉండాల్సి ఉండగా ఒకటి మాత్రమే ఉండటం, సెట్ బ్యాక్ లేకపోవడం, అగ్నిమాపక యంత్రాలు తిరిగేందుకు అసలు మార్గమే లేకపోవడం ప్రమాద తీవ్రతను మరింత పెంచడానికి దోహదపడ్డాయని సభ్యులు నిర్ధారణకు వచ్చారు.

**మాలిక్ డిమాలిషింగ్ సంస్థకు మాల్ కూల్చివేతల ప్రక్రియ..** మూడు రోజుల పాటు అగ్ని ప్రమాదంతో తీవ్రంగా కాలిపోయిన దక్కన్ స్పోర్ట్స్ నైట్‌వేర్ మాల్ కూల్చివేత పనులను మాలిక్ డిమాలిషింగ్ సంస్థకు అప్పగించారు. ఈ సంస్థ ఇప్పటికే ఎన్నో నిర్మాణాలను జాగ్రత్తగా కూల్చివేసినగా గుర్తింపు తెచ్చుకోవడంతో దక్కన్ స్పోర్ట్స్ నైట్‌వేర్ మాల్ కూల్చివేత పనులను ఆ సంస్థకు అప్పగించినట్లు తెలిసింది. ఈ సంస్థ వద్ద అధునాతనమైన యంత్ర సామాగ్రి ఉండటంతోనే వారికి ఈ భవన కూల్చివేత పనులను అప్పజెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఈ భవనం కూల్చివేతకు మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

**భవనం వద్ద క్లూస్ టీం తనిఖీలు..** అగ్ని ప్రమాదం జరిగిన భవన సముదాయంలో కొన్ని అంతస్తుల లో పొగలు వెలువడుతుండటంతో స్పందించిన అగ్నిమాపక సిబ్బంది లోపల మొత్తం ఫోమ్ చల్లి చిన్న మంటలను కూడా పూర్తిగా ఆర్పివేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ భవనం వద్ద అధునాతనమైన స్కానర్లతో క్లూస్ టీం పరిశీలిస్తుంది. ఈ టీంకు నేతృత్వం వహిస్తున్న అధికారి వెంకన్న మాట్లాడుతూ ప్రమాదం జరిగినప్పటి నుంచి ఇప్పటికీ(3రోజులు) దట్టంగా పొగ వ్యాపించి ఉందన్నారు. లోపలికి వెళ్లేందుకు అన్ని మార్గాలను పరిశీలిస్తున్నామని, ఒక సారి లోపలికి వెళ్లగలిగితే ప్రమాదానికి గల కారణాలను తెల్సుకునే అవకాశం ఉంటుం దన్నారు. సెంట్రల్ జోన్ డీసీపీ రాజేష్ చంద్ర, ఇతర అధికా రులతో పాటు తాము కూడా సిద్దంగా ఉన్నామని వెంకన్న తెలిపారు.

**ఘటనా స్థలిని పరిశీలించిన పలు పార్టీల నేతలు..** సికింద్రాబాద్ అగ్ని ప్రమాద ఘటనా స్థలాన్ని తెలంగాణా జనసమితి (తెజస) అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, సీపీఐ, సీపీఎం నాయకులు పరిశీలిం చారు. తాజా పరిస్థితులను వారు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్రమ కట్టడాలను కూల్చివేయాలంటూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.



అత్తాపూర్‌లో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న సినీ నటి రాశిసింగ్

## కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు కెప్టెన్‌గా లోకేష్



లోకేష్‌ను సత్కరిస్తున్న ఇండియన్ వాలీబాల్ జట్టు మాజీ కెప్టెన్, ఆర్టీసీ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటనారాయణ

హైదరాబాద్, జనవరి 21 ప్రభాతవార్త: కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు కెప్టెన్‌గా లోకేష్ ఎన్నికయ్యారు. శనివారం ఇండియన్ వాలీబాల్ జట్టు మాజీ కెప్టెన్, ఆర్టీసీ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటనారాయణ ఈ సందర్భంగా జట్టు సభ్యులను సత్కరించి వాలీబాల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వైఎస్.స్వర్ణలత, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న సతీష్ (ఫైల్‌ఫోటో)

అల్వాల్, జనవరి 21 ప్రభాతవార్త: ఇంటర్ విద్యార్థి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అల్వాల్ బొల్లారం బజార్ రైల్వే స్టేషన్‌లు మధ్యలో సంఘటన జరిగింది. బాధితుడి కుటుంబ సభ్యులు రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. డౌటన్ బజార్ లో నివసించే సుభాష్ కుమారుడు సతీష్(20) అల్వాల్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. పది రోజులు నుంచి కళాశాలకు వెళ్ళడం లేదు. ఇదే విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ తండ్రికి ఫోన్ చేసి చెప్పడం జరిగింది. కళాశాలకు వెళ్ళడానికి డబ్బులు కావాలని తల్లిదండ్రులను బాధితుడు కోరాడు. అడిగినంత డబ్బులు ఇవ్వక పోయే సరికి మనస్తాపానికి గురయ్యాడు. ఉదయం పది గంటలు సమయంలలో కాచిగూడా నుంచి మెదక్ వెళుతున్న రైలును చూసి పట్టాలుపై తల పెట్టి పడుకున్నాడు. రైలు వేగంగా ఉండడంతో సతీష్‌కు ఢీకొట్టడంతో అతను అక్కడిక్కడే మరణించాడు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రెండు రోజులు వ్యవధిలో అల్వాల్‌లో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం కలకలం రేపుతోంది. గురువారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు.

## ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

చిక్కడపల్లి, జనవరి 21 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్ గుప్త అన్నారు. చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు.

## అగ్ని ప్రమాదం జరిగిన భవనాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో కూల్చాలి

### ఇంజనీరింగ్ నిపుణులు

బేగంపేట జనవరి 21, ప్రభాతవార్త : సికింద్రాబాద్ నల్లగుట్ట దక్కన్ స్పోర్ట్స్ నైట్‌వేర్ మాల్ మూడు రోజులుగా మంటల్లో చిక్కుకుని తీవ్ర ప్రమాదాన్ని సూచిస్తుండటంతో శనివారం సాయంత్రం ఇంజనీరింగ్ నిపుణులు భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవనం మొత్తం డెబ్రిస్‌తో నిండిపోవడం వల్ల తాము కొంత వరకు మాత్రమే వెళ్లి పరిశీలించామన్నారు. భవనం 4ఫ్లోర్లు వెనుక వైపు పడిపోయిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఒక పద్ధతి ప్రకారం భవనాన్ని తొలగించాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. భవనాన్ని పూర్తిగా తొలగిస్తేనే మేలన్నారు. ఇంప్లోజెంట్ టెక్నిక్ (భవనం ఉన్నచోటనే కూల్చివేయడం)ఎంతో ఖర్చుతో కూడుకున్న పని అని అది ఇక్కడ అవసరం లేదన్నారు. ఉన్నట్లుండి భవనం కూలిపోయే పరిస్థితి లేదని కొంత సమయం పడుతుందని ఇంజనీరింగ్ నిపుణులు అభిప్రాయపడ్డారు.

## కెమెకల్ స్ప్రే చేయించిన కార్పొరేటర్

చిక్కడపల్లి, జనవరి 21 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని టిఆర్‌టిలోని పోచమ్మ దేవాలయం ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో సానిటైజేషన్ కార్యక్రమం స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ ప్రారంభించారు డివిజన్‌లో బొంతపురుగులున్న ప్రాంతాలల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

## బడుగుల విద్యాసంస్థలపై కేంద్ర, రాష్ట్రాల నిర్లక్ష్యం

### కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ



ప్రసంగిస్తున్న వక్తలు

చిక్కడపల్లి, జనవరి 21 ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పేదలు చదువుకునే విద్యాసంస్థలను అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తున్నారని కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పీడీఎస్‌యు విద్యార్థుల సమ్మేళనం సదస్సు జరిగింది. "వర్తమాన రాజకీయాలు-ప్రగతిశీల శక్తుల కర్తవ్యాలు' అంశంపై ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ 1966లో నియమించిన భారతీయ విద్యాకమిషన్ డాక్టర్ కోఠారి చేసిన సిఫార్సుల మేరకు బడ్జెట్‌లో 10శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని ఆదేశించడం జరిగిందని, కాని నేడు సిఫార్సులను పట్టించుకోవడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం 30శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా, ఇప్పుడు కేవలం 6శాతం మాత్రమే కేటాయిస్తున్నారన్నారు. ఈ విధంగా పైకి మాత్రం కేజీ నుంచి పీజీ ఉచిత విద్య అందిస్తాం అని తెలంగాణ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు చేయడానికి మాత్రమే పరిమితమైందన్నారు. సభలో జార్జ్‌రెడ్డి, జంపాల శ్రీపాద సహచమిత్రులు సత్యనారాయణ, పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్‌రావు, డాక్టర్ రంగారెడ్డి, మెరెడ్డి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, గీతా రామస్వామి, అనిశెట్టి శంకర్, బూర్గుల ప్రదీప్, గొర్రెపాటి మాధవరావు, పీడీపీఎస్ రాష్ట్ర నాయకుడు వి.శంకర్, ఉస్మానియా వర్సిటీ ప్రొఫెసర్ ప్రొఫెసర్ లక్ష్మీ, పీడీఎస్‌యు అధ్యక్షుడు పరుశురాములు, మహేష్, ప్రధాన కార్యదర్శి ఆజాద్, పీడీఎస్‌యు విజృంభన ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్ తదితరులు ప్రసంగించిన వారిలో ఉన్నారు.

# అసలు ధర ఒకటైతే.. ప్యాకింగ్‌పై మరోరేటు

- షాపింగ్ మాల్స్‌లో ఇష్టారాజ్యంగా వస్తువుల ధరలు
- ప్యాకేజ్డ్ నిబంధనలు ఉల్లంఘించి మోసం చేస్తున్న నిర్వాహకులు
- అక్రమాలను అరికట్టాలని గగ్గోలు పెడుతున్న వినియోగదారులు
- చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న తూనికలు కొలతల శాఖ



హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త: నగరంలో షాపింగ్ చేయడమంటే వినియోగదారులు బెంబేలెత్తాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. పైకి హంగూ ఆర్భాటాలతో ఆకర్షణీయంగా ఉండే ఈషాపింగ్ మాల్స్‌లో లోపలికివెళ్లిన కస్టమర్లను నిలువు దోపిడీ చేస్తున్నారు. కళ్లు చెదిరే లైట్లతో, ఆకర్షనీయమైన డిస్‌ప్లే వెనుక జరిగేందంతా మోసమే.. షాపింగ్ మాల్ సోకు చూసి లోపలికెళ్లామా మనం అడ్డంగా బుక్కయిపోవడం ఖాయం. ఆఫర్లతో పేరుతో వినియోగదారులను ఆకట్టుకునే షాపింగ్ మాల్స్ తూనికలు-కొలతలు నాణ్యత విషయంలో మాత్రం కష్టమర్లను మోసగిస్తున్నాయి. ప్రతి షాపింగ్ మాల్‌లోనూ ఏవస్తువైనా నిర్ధేశించిన ధరకన్నా ఎక్కువ అమ్మరాదన్న నియమం ఉంది. కానీ ఈబడా షాపింగ్ మాల్స్‌లో ఆనియమాలకు తిలోదకాలిచ్చి ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేటుకే అమ్ముతున్నారు. హైదరాబాద్‌లో నలుమూలలా పెరుగుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా ఈ షాపింగ్‌మాల్స్ వెలుస్తున్నాయి. అందులోనూ అనేక కంపెనీలు ఈవ్యాపారంలోకి దిగడం వాటి మధ్య పోటీ పెరగడంతో మోసాలకు ఊతమిస్తున్నాయి. తూనికలు కొలతలు అధికారులు ఈషాపులపై దాడి చేసి చర్యలు తీసుకున్నా.. వినియోగదారులు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని ఈపరిస్థితులు తెలియజేసున్నాయి.

**ప్యాకింగ్ నిబంధనలు..** ప్యాకేజ్డ్ కమోడిటీస్ నిబంధనల ప్రకారం ప్రతి ప్యాకెజ్‌పై తయారీ దారుడి పేరు, చిరునామా, ఎప్పుడు తయారుచేశారు. వస్తువు పేరు నికర బరువు, అన్ని పన్నులతో కలిపి ఎమ్మార్పీ, వినియోగదారుల సహాయ కేంద్రం ఫోన్ నంబర్ తదితర వివరాలు ముద్రించాల్సి ఉంటుంది. వీటిలో ఏఒక్కదాన్ని ముద్రించకపోయినా అది ఉల్లంఘనకిందకే వస్తుంది. అయితే కొన్ని షాపింగ్ మాల్స్‌లో మాత్రం ఈ నిబంధనలు కాగితాలకే పరిమి తమవుతున్నాయి. కొన్ని మాల్స్‌లో భూతద్దం పెట్టి వెతికినా కూడా ఈసమాచారం కనిపించడం లేదు. కేవలం ఎమ్మార్పీతో కూడిన స్టిక్కర్లను మాత్రమే అంటించి అమ్మకాలు జరుపుతున్నారు. అయితే మాల్స్‌లో వస్తువులను కొనేందుకు వెళ్లే వినియోగ దారులు తాము కొనుగోలు చేసే వస్తువుపై ప్యాకింగ్ నిబంధనల ప్రకారం ముద్రించి ఉన్నాయో లేదో గమనించాలని ఎటువంటి అనుమానం కలిగినా తమదృష్టికి తీసుకురావాలని తూనికలు కొలతలు అధికారులు తెలుపుతున్నారు.

**వస్త్ర వ్యాపారంలోనూ..** వస్త్రాలపై జీఎస్టీ ఉండటంతో ఇతర ప్రాంతాల నుండి బిల్లులు లేకుండా సరుకు దిగుమతి చేసుకొని ఎమ్మార్పీపై అధనంగా భారం మోపుతున్నారు. జీఎస్టీ ప్రారంభైన రెండు మూడు నెలల వరకు పన్ను రిటర్న్ దాఖలుపై దృష్టాపెట్టిన వ్యాపారులు ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపడంతో జీరో వ్యాపారం పైనే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తుంది. జీఎస్టీతో ధర పెరిగిందని బిల్లులు కావాలంటే మరి కొంత చెల్లించాల్సి ఉంటుదనే కారణంతో వినియోగదారులకు ఎలాంటి బిల్లు చెల్లించకుండానే క్రయ విక్రయాలు చేస్తున్నారు. జీఎస్టీ పేరుతో వచ్చే సొమ్ము నేరుగా వ్యాపారి జేబుల్లోకి వెళుతుండగా ఇటు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుండటంతో పాటు సామాన్యుడిపై ధర భారం అధికమవుతోంది.

# దేవాలయ భూమి కాపాడాలి : బస్తీవాసుల నిరసన



చుడీబజార్ రతన్‌దాస్ మఠ్ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న బస్తీవాసులు, భక్తులు

బేగంబజార్, జనవరి 21ప్రభాతవార్త: చుడీబజార్ రతన్ దాస్ మఠ్‌కు చెందిన కోట్లాది రూపాయల ఖాళీ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు అక్రమణలకు యత్నిస్తున్నారని భక్తులు, స్థానికులు జోక్యం చేసుకుని దేవాలయ భూమి కాపాడాలని స్థానిక బస్తీవాసులు మీనా కరోల్‌పూజా, బినా సోని, లాలీశర్మ, చందాశర్మ, ప్రబా సాంక్లాలు కోరారు. బేగంబజార్ డివిజన్‌లోని చుడీబజార్ రాందాస్‌మఠ్ వద్ద బస్తీవాసులు, మహిళా భక్తులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రతన్‌దాస్‌మఠ్‌లో, రతన్‌దాస్ బాబా సమాధి ఉందని, 1916 నిజాం హాయంలో నిజాం ఈ మఠ్‌ను నలుగురు కమిటీతో కూడిన మధన్‌లాల్, సూరజ్‌మల్‌జీ, మదన్‌గోపాల్, సీతారాంలకు అప్పగించారు. తదనంతరం సీతారాం మనవళ్లు, మధుసూధన్‌జోషి, బ్రిజ్ గోపాల్‌జోషిలు 30ఏళ్ల తరువాత ఈ మఠ్‌కు వచ్చి తమ సొంత మఠ్ అని, ఇందులో భక్తులకు అనుమతి లేదని లోనికి రావద్దని చెబుతున్నట్లు తెలిపారు. 30ఏళ్లుగా పూజలు నిర్వహిస్తున్న పూజారులు లక్ష్మీనారాయణ శాస్త్రిలను బయటికి గెంటి వేసి మఠ్ తాళాలు వేశారని వారు ఆరోపించారు. ఏదైనా కమిటి మూడు సంవత్సరాలు ఉంటుందని, అది రద్దు అయిన తరువాత స్థానిక బస్తీవాసులతో కొత్త కమిటి వేయాల్సి ఉండగా, అవన్ని తుంగలో తొక్కి ఈమఠ్ తమేదనంటూ మహిళా భక్తులను బెదిరింపులకు గురి చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనపై స్థానిక షాహినాయత్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. త్వరలోనే మంత్రులు కెటిఆర్, ఇంద్రకరణ్‌రెడ్డిలను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుల్లేసేకుమార్, రాజేందర్ కుమార్‌జైన్, బింకార్, శివకుమార్, విక్రమ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే సాయన్న



మోండా డివిజన్‌లో రూ.73 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సాయన్న, కార్పోరేటర్ కొంతం దీపిక, బిఆర్ఎస్ నేతలు

కంటోన్మెంట్, జనవరి 21 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని పెండింగ్ పనులను దశల వారిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేజి.సాయన్న తెలిపారు. జిహెచ్ఎంసి ఎండా డివిజన్ లోని రెజిమెంటల్ బజార్‌లో రూ.23 లక్షలు, జూలమ్మ బస్తీలో రూ.16 లక్షల వ్యయంతో డ్రైనేజీ, సెబాస్టియన్ రోడ్డులో రూ.34 లక్షల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు పనులను ఎమ్మెల్యే సాయన్న, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపికలతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తెచ్చినట్లైతే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మాజీ కో-అప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్, బిఆర్ఎస్ నేతలు నివేదిత, పిట్ల నాగేశ్, ఎసదానంద్ గౌడ్, కాశిరెడ్డి, పనస సంతోష్, అశోక్, దాసరి కర్ణకుమార్, అజయ్, నవీన్, శేఖర్ ముదిరాజ్, కాంగ్రెస్ నేత బాబురావ్, బిజెపి నేత కొంతం నరేశ్, ఇంజనీర్లు అంజనేయులు, రవిందర్, హాకీం పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి సేవలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు



హోమం చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, జనవరి 21 ప్రభాతవార్త : మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు శనివారం నర్సాపూర్‌లోని చాకరిమెట్ల శ్రీఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా హోమం నిర్వహించడం తో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆంజనేయస్వామి ఆశీస్సులతో అందరూ బాగుండాలని అభిలషించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ బాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## పరీక్ష సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు

**మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పన్నాల హరీశ్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న హరీశ్‌రెడ్డి

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 21, ప్రభాతవార్త : విద్యార్థులు పరీక్షా సమయంలో ఒత్తిడికిలోను కాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని చేపట్టిందని మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పన్నాల హరీశ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని శంశిగూడ ప్రభుత్వ పాఠశాలలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా దేశ వ్యాప్తంగా రూపొందించిన పరీక్ష పే చర్చ కార్యక్రమంలో భాగంగా పెయింటింగ్ పోటీలను నిర్వహించారు. బిజెపి జిల్లా కార్యదర్శి విజిత్‌వర్మ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మేడ్చల్ మల్కాజగిరి జిల్లా అధ్యక్షులు పన్నాల హరీశ్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ కొరడాల నరేష్‌లు విచ్చేసి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవకుండా చదువుపై మక్కువ పెంచుకొని పరీక్షలు రాసి మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు ఇప్పటి నుండే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష సాధన కోసం అంకిత భావంతో కృషి చేస్తే తప్పక విజయం సాధిస్తారని అన్నారు. అనంతరం విద్యార్థులకు మొదటి ద్వితీయ తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. అలాగే మరో 25మంది విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కుమార్ యాదవ్, మణిభూషన్, కమలాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రామ్‌రెడ్డి, రఘు, అనిత, శివాజి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాజీవితానికి నిలువెత్తు నిదర్శనం కల్పనారెడ్డి

రవీంద్రభారతి, జనవరి 21 ప్రభాతవార్త : ప్రముఖ రచయిత్రి తుమ్మల కల్పనారెడ్డి రచనలు తెలంగాణ బతుకు చిత్రానికి దగ్గరగా ఉంటాయన్న రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డా. చిలుముల బాల్‌రెడ్డి సభాధ్యక్షతన రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఆమె రచించిన కట్లపూల దడి పుస్తక సమీక్షా మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి కట్లపూల దడి తెలంగాణ ప్రజాజీవితానికి అద్దంపడుతూ నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానంతరం రాష్ట ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల గురించి కవులు, రచయితలు అనేక పుస్తకాలు రచించారన్నారు. కల్పనారెడ్డి మనస్సులోని భావాలను, సామాజిక స్థితిగతులను తెలంగాణ యాసలో అందరికీ సులువుగా అర్థమయ్యేరీతిలో అద్భుతంగా వ్యక్తపరిచారని తెలిపారు. తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరి గౌరీశంకర్ తెలంగాణ ఉద్యమ చరిత్రను కల్పనారెడ్డి కవితల రూపంలో కళ్లకుకట్టారని కొనియాడారు. తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ తెలంగాణ అస్తిత్వాన్ని కవితల రూపంలో వ్యక్తపరిచారని, భవిష్యత్తులో మరిన్ని గొప్ప రచనలు ఆమె కలం నుండి జాలువాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న తెలంగాణ అధికార భాషా సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, బిఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదరి ్శ మూల విజయరెడ్డి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం తదితరులతో చందర్, నారాయణలు కలిసి రచయిత్రి కల్పనారెడ్డిని సత్కరించారు. చివరిగా ప్రముఖ కవి డా. నాళేశ్వరం శంకరం పుస్తక సమీక్ష కావించారు.

## మానవత్వం మూర్తీభవించిన సాహితీవేత్త ఎండ్లూరి సుధాకర్

**ప్రఖ్యాత కవి ఆచార్య ఎన్.గోపి**



పుస్తకావిష్కరణ కావిస్తున్న ఆచార్య ఎన్.గోపి, భాస్కరరావు, మనోజ్ఞ, మానస తదితర అతిథులు

రవీంద్రభారతి, జనవరి 21 ప్రభాతవార్త : మానవత్వానికి నిర్వచనంగా నిలువెల్లా మానవత్వం మూర్తీభవించిన ప్రముఖ సాహితీవేత్త ఆచార్య ఎండ్లూరి సుధాకర్ అని ప్రఖ్యాతకవి, పొట్టి శ్రీరాములు తెలు గు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎన్.గోపి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, మనోజ్ఞ సాహిత్య సాంస్కృతిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య ఎండ్లూరి సుధాకర్ జయంతిని పురస్కరించుకొని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో శనివారం రాత్రి ఆయన రచించిన నల్లా ద్రాక్ష పందిరి పుస్తక ఆవిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య ఎన్.గోపి గౌరవ అతిథులు డా. తాళ్లపల్లి యాకమ్మ, డా. వి.కృష్ణ, కె.వెంకటేశ్వరరావు, డి.వెంకటేశ్వరరావు, హర్షవర్దన్ సుధాకర్ కుమార్తె మనోజ్ఞ, మానస తదితరులతో ఎండ్లూరి సుధాకర్ రచనను ఆవిష్కరించి ప్రసంగిస్తూ సుధాకర్ కుమార్తెలు మనోజ్ఞ, మానసలు తండ్రి రచనలను సేకరించి పుస్తకరూపంలో తీసుకురావడం, ముఖ్యంగా తండ్రి పేరున ప్రతిభా పురస్కారాన్ని ఏర్పాటుచేసి ప్రముఖులను ఎంపికచేసి ప్రదానం చేయడం ముదావహం, హర్షదాయకమని ఇరువురినీ అభినందించారు. ఈ సందర్భంగా ఆచార్య ఎన్.గోపి ఇతర అతిథులతో కలిసి ప్రముఖ సాహితీవేత్త డా. పెనుమాకుల భాస్కరరావును ఘనంగా సత్కరించి ఎండ్లూరి సుధాకర్ ప్రతిభా పురస్కారాన్ని ప్రదానం చేశారు. చివరిగా అతిథులు ప్రసంగించారు.

## సుమన్, ఎం.కె.రాముకు ఎన్టీఆర్ శతజయంతి పురస్కారాలు

చిక్కడపల్లి, జనవరి 21 ప్రభాతవార్త: ఎన్టీఆర్ శ్రీభారతి శతజయంతి స్మారక పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శ్రీభారతి మ్యూజిక్ అకాడమి సంగీత సాహిత్య కళావికాస వేదిక ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ సినీనటులు, సుమన్‌కు 'ఎన్టీఆర్ శతజయంతి స్మారక పురస్కారం, విశ్వనట చైతన్యభారతి, రసమయి సంస్థ అధినేత, ప్రముఖ కవి, బాలబంధు డాక్టర్ ఎం.కె.రాముకు 'ఎన్టీఆర్ శతజయంతి జీవన సాఫల్య పురస్కారం'తో పాటు 'విశ్వకళాచైతన్య భారతి' బిరుదు, స్వరరమ్య వ్యాఖ్యాన సారంగత ఎంకెఆర్.ఆశాలతకు 'వ్యాఖ్యాన భారతి', బిరుదులు ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జస్టిస్ బి.చంద్రకుమార్ హాజరై ఈ పురస్కారాలను అందించి గౌరవించారు. నిర్వాహక సంస్థ అధినేత, ప్రముఖ గాయకుడు చింతలపాటి సురేశ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తిరుమల బ్యాంక్ ఛైర్మన్ నంగునూరి చంద్రశేఖర్, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ బి.చంద్రశేఖర్, మేడిది సుబ్బయ్య ట్రస్ట్ అధినేత మేడిది వెంకటేశ్వరరావు, కళాదర్బార్(గుంటూరు) అధ్యక్షుడు పొత్తూరి రంగారావు, ప్రముఖ సినీ,టీవీ రంగస్థలనటులు చల్లగాలి వెంకట్‌రాజు, బిజెపి నేత వివిఎస్ఎస్.సాయికృష్ణ, తనుశ్రీ హోమ్స్ వ్యవస్థాపకులు టిటి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గాయకుడు చింతలపాటి సురేశ్ ఆధ్వర్యంలో జరిగిన సినీ సంగీత విభావరిలో గాయనీ గాయకులు రాజేశ్, జెఎస్‌జె.కుమార్, నవరస గాయని ఆమని, వీణారాజ్, ఇందునయన, వాణీపూర్ణిమ, మాస్టర్ రిషిల్ కమ్మరి, ఏ.అరుష్, శ్రీహర్ష, శర్వాణి తదితరులు అద్భుతంగా గానం చేశారు. ఈ సంగీత కార్యక్రమానికి కీబోర్డుపై రాజేశ్వరరావు, వినోద్‌కుమార్, ఫ్లూట్‌పై రాజజేశ్, డ్రమ్స్‌పై శ్రీకాంత్, తబలపై బివి.రమణమూర్తి, సాయిరాఘవచరణ్, ప్యాడ్స్‌పై సతీష్‌కుమార్ వాద్యసహకారాన్ని అందించారు.

## జెఏసి నాయకులకు పుస్తకాలు పంపిణి



విద్యార్థులకు పుస్తకాలను పంపిణి చేస్తున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, జనవరి 21 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన వివిధ రకాల ఉద్యోగ ప్రకటలకు సన్నద్ధం అవుతున్న అంబర్‌పేట నియోజకవర్గ విద్యార్థులకు శనివారం స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఉస్మానియా జెఏసి నాయకులకు పుస్తకాలు పంపిణి చేశారు. జెఏసి నాయకులు జంపాల రాజేష్, జీనియస్ పబ్లికేషన్ డైరెక్టర్ రఘు, దీపిక, అంబర్‌పేట సినీయర్ నాయకులు మిర్యాల రవీందర్ ఆధ్వర్యంలో ఈ ఈ స్టడి మెటిరీయల్‌ను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో విద్య ప్రాముఖ్యతను వివరించారు. తమకు అనేక రకాలుగా ప్రోత్సహం అందిస్తున్న, తాము చేస్తున్న పోరాటాలకు వెన్నుదన్నుగా ఉంటున్న ఎమ్మెల్యేకు వారు ఉద్యమాభివందనలు తెలియజేశారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమిషనర్



పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న కమిషనర్ సత్యనారాయణ

దుండిగల్, జనవరి 21 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులలో శనివారం ఉదయం కమీషనర్ సత్యనారాయణ పర్యటించారు. ఈసందర్భంగా పారిశుధ్య సిబ్బంది పనితీరు, బయోమెట్రిక్‌తో పాటు స్వచ్ఛ ఆటోల పనితీరును పరిశీలించారు. కమీషనర్ మాట్లాడుతూ తడిపొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలన్నారు. ప్లాస్టిక్ బ్యాన్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేదించాలని సూచించారు. ప్రతిరోజు రోడ్డు ఇరుపక్కన చెత్తకుప్పలు తొలగించడం, ప్రధాన రహదారిలో రాత్రివేళల పనిచేస్తున్నప్పుడు రేడియం జాకెట్, చేతులకు తొడుగులు, మాస్కలు శానిటైజర్ ఉపయోగించడంతో పాటు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యమ్రంలో శానిటరి సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, వరప్రసాద్, జవాన్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కంటి వెలుగు ద్వారా వైద్యపరీక్షలు చేయించుకోవాలి



వైద్యులతో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నాయకులు,జి.జి.వై.ఎఫ్ ఛైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్

బేగంబజార్,జనవరి 21ప్రభాతవార్త: నేత్ర సమస్యతో భాదపడుతున్న వారు కంటి వెలుగు ద్వారా వైద్యపరీక్షలు చేయించుకోవాలని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు,గడ్డం గంగాధర్‌ఫౌండేషన్ ఛైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.ఆరోగ్య ఆసుపత్రిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని బిఆర్ఎస్ మహిళా నాయకురాళ్లతో, వైద్యులతో కలిసి పరిశీలించారు.కంటి వెలుగు పరీక్షలు అందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నేత్ర సమస్యతో భాదపడుతున్న వారు నేరుగా కంటి వెలుగు కేంద్రాన్ని వచ్చిన ఉచితంగాకంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు,బిఆర్ఎస్ మహిళ నాయకురాలు శీలం సర్వసతి, మాధవి,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా 'కేరీర్ కౌన్సెలింగ్ ఫెయిర్'



విద్యార్థులకు వివరిస్తున్న ప్రతినిధులు

హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త: విద్యార్థులు తమ చదవును మరింత అభివృద్ధి చేసుకునేందుకు దేశవిదేశాల్లో ఉండే విద్యా, ఉద్యోగాల ఆవకాశాలపై పట్ల అవగాహాన పెంచొందించేందుకు మేరు యూనివర్సిటీ విద్యార్థులకు కేరీర్ కౌన్సిలింగ్ ఫెయిర్‌ను నిర్వహించింది. నగరంలోని మేరు పాఠశాల ఆవరణంలో జరిగిన ఈకార్యక్రమానికి వివిధ దేశాల నుంచి జెవిఆర్, జేమ్స్‌కుక్ , స్వాన్సీ విశ్వవిద్యాలయంలతోపాటు సైన్స్, మ్యాథ్స్ ఇంజనీరింగ్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, డిజైన్ హ్యూమానిటీస్ తదితర విభాగాల్లో అన్వేసించడానికి ఈప్రదర్శనలో అవకాశం కల్పించింది. ఈసందర్భగా విద్యార్థులు స్టాళ్లన్నీ కలియతిరుగుతూ విశ్వవిద్యాలయ ప్రతనిధులతో మాట్లాడి ఉన్నతవిద్యపై తమకున్న సందేహాలను వివరించి అవగాహాన పెంపొందించుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెడ్ బిజుబేబీ, ప్రిన్సిపల్ సత్యకి బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## 'పూదోట రచనా కదంబం' గ్రంథావిష్కరణ

చిక్కడపల్లి, జనవరి 21 ప్రభాతవార్త: కిన్నెర ఆర్ట్ థియేటర్స్, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత తిరుమల వెంకటస్వామి రచించిన 'పూదోట రచనా కదంబం' ఆవిష్కరణ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో చారిత్రక నవలాచక్రవర్తి ఆచార్య ముదిగొండ శివప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ గ్రంథాన్ని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్సలర్ ఆచార్య కొలకలూరి ఇనాక్‌కు అంకితమిచ్చారు. ఈ పుస్తకాన్ని తెలంగాణ గ్రంథాలయ పరిషత్‌ఛైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్ ఆవిష్కరించారు.

## జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్**




బీఎస్పీ చేపట్టిన దీక్షలో పాల్గొన్న నాయకులు

ధర్నాచౌక్, జనవరి 21, ప్రభాతవార్త: జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో బహుజన్ సమాజ్ పార్టీ, గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లు పెంచాలి, బీసీ కులగణన చేయాలని డిమాండ్ చేస్తూ ఒక్కరోజు దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మద్దతు తెలిపిన శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ సమావేశాలలోనే బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, జార్ఖండ్, చత్తీస్‌ఘడ్ వంటి అనేక రాష్ట్రాలలో బీసీ రిజర్వేషన్లు పెంచారని, ఇటీవల బీహార్ రాష్ట్రంలో కూడా బీసీ కులగణన చేసి, కులాల వారీగా బీసీ జనాభాను ప్రకటించారని గుర్తు చేశారు. కులగణన చేపట్టకపోవటం వల్ల బీసీలకు అన్ని రంగాలలో అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కార్పొరేషన్స్ పెట్టి బడ్జెట్ కేటాయించ లేదు, కనీసం బోర్డులు ఏర్పాటుచేయలేదని ఆరోపించారు. బీసీలకు రావల్సిన వాటా రాకుండా అడ్డుకుంటున్నప్పటికీ అధికార పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు ఎవరూ మాట్లాడటం లేదని ఆరోపించారు. బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో బీసీ లకు 60 నుండి 70 సీట్లు ఇచ్చే ఏకైక పార్టీ బీఎస్పీ అని తెలిపారు. ఈ దీక్షా కార్యక్రమంలో బీసీ నాయకులు తెలంగాణ విఠల్, బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి భిక్షపతిగౌడ్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధ్యక్షులు శబరి, బీఎస్పీ నేతలు దాసరి ఉష, జక్కని సంజయ్, మహేస్‌చారి, మొల్లంగా శ్రీహరిచారి, విజయార్య క్షత్రియ, శ్రీనివాస్ యాదవ్, క్రిస్టియన్ మైనార్టీ కన్వీనర్ శ్యామ్‌సన్, ముస్లిం మైనార్టీ నాయకులు మహ్మద్ షఫీ, అబ్రార్ హుస్సేన్, బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధులు సింబశివగౌడ్, అరుణక్విన్, వెంకటేష్‌చౌహాన్, మునుగోడు ఎంఎల్ఏ అభ్యర్థి ఆందోజు శంకరాచారి పాల్గొన్నారు.

## మహిళలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు: మంత్రి తలసాని

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**




ప్రసంగిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

చిక్కడపల్లి, జనవరి 21 ప్రభాతవార్త: న్యాయస్థానాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా న్యాయవాదులు, అధికారులను ఇబ్బందులకు గురిచేస్తే ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. మహిళా న్యాయవాదులు, అధికారులు ధైర్యంగా ముందుకు సాగాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అఖిలభారత యాదవ మహాసభ న్యాయవిభాగం ఆధ్వర్యంలో 'యాదవ మహిళా న్యాయవాదులు, అధికారుల సమ్మేళనం' కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు చలసాని వెంకట్ ఆధ్వర్యంలో జరిగిందింది. న్యాయవాది అచ్యుత యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌మాట్లాడుతూ సిఎం కెసిఆర్ యాదవ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ.300కోట్ల విలువచేసే స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణానికి రూ.5కోట్లు మంజూరు చేశారని, అవసరమైతే మరో 8-9కోట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సభలో ఎమ్మెల్యే నోముల భరత్ యాదవ్, ఎపి రాష్ట్రఎమ్మెల్సీ రమేశ్ యాదవ్, సమాచారహక్కుచట్టం పూర్వ ప్రధాన కమీషనర్ డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. రాష్ట్రపతి భవన్(బొల్లారం) ఎస్టేట్ ఆఫీసర్ రజనీ ప్రియ యాదవ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మహేశ్వరి యాదవ్, ఓయు న్యాయకళాశాల ప్రిన్సిపాల్ రాధిక యాదవ్, డాక్టర్ శిరీష యాదవ్, డాక్టర్ రమాయాదవ్, యాదవమహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు రాగం సుజాత యాదవ్, కార్పొరేటర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మాణాలను ఆమోదించారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

దుండిగల్, జనవరి 21 ప్రభాతవార్త : విద్యుత్ తీగల మరమ్మత్తులు, బదలాయింపులో భాగంగా డి.పోచంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో అదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఏఈ సురేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామం, చైతన్యకాలనీ, సుందర ఆశ్రమం, దుండిగల్ గ్రామం ప్రాంతాలలో ఉదయం 10గంల నుండి మధ్యాహ్నం 1గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. సమస్యను గుర్తించి వినియోగదారులు తమతో సహాకరించాల్సిందిగా ఏఈ కోరారు.

## పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి



హోంమంత్రి మహమూద్‌అలీని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

చార్మినార్, జనవరి 21 ప్రభాతవార్త : పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు.చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ,శాలిబండ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు మహ్మద్ హమేర్‌లు హోంశాఖ మంత్రిని కలిశారు.చార్మినార్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాలు గురించి వారు హోంశాఖ మంత్రి మహమూద్ అలీకి వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్‌లోధీ మాట్లాడుతూ కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చూడాలి

**బేగంపేట ట్రాఫిక్ మహిళా హెడ్ కానిస్టేబుల్ శ్యామల**



రసూల్‌పురా యూరేకా స్కూలు లో ట్రాఫిక్ నిబంధనలపై విధ్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శ్యామల

బేగంపేట జనవరి 21,ప్రభాతవార్త : ప్రతి ఒక విద్యార్థి వారి కుటుంబం మొత్తం ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా వారి తల్లి దండ్రులకు తెలియజెప్పాలని బేగంపేట ట్రాఫిక్ మహిళా హెడ్ కానిస్టేబుల్ శ్యామల,పద్మావతిలు శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు.శనివారం బేగంపేట రసూల్‌పురా పరిధిలోని యురేకా హైస్కూలులో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారు పలు సూచనలు చేసారు.చిన్నారులను పాఠశాలలకు తీసుకు వచ్చే సమయంలో తప్పకుండా తల్లి దండ్రులు ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తుంటే హెల్మెట్ ధరించాలని,అలాగే కారులో ప్రయాణిస్తున్నట్లైతే సీటు బెల్టు పెట్టుకునేలా చిన్నారులు వారి తల్లి దండ్రులకు సూచించారు.ఈ అవగాహనా కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విజయరామరాజు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోశాలల్లో ఆవులకు పూజలు

అఫ్జల్‌గంజ్, జనవరి 21 ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గంలో ఉన్న గోశాలల్లో ఆవులకు భక్తులకు తమకు తొచ్చిన విధంగా ఆహారాన్ని అందచేశారు. ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.ఇమ్లీబన్‌లోని గోశాలల్లోగోవులకు భజరంగ్‌సేనా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త గడ్డివేసి ప్రత్యేక పూజలు చేశారు.ఈకార్యక్రమంలో ప్రతినిధులు ఎస్ రంజనీ, సూర్యశుక్లా,అశీష్,అనిరుద్,శ్రీనివాస్‌గుప్త,కాజల్,సతీష్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు



కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకులు పాశం సురేందర్, చేతన్ సూరి, కుమార్ తదితరులు

చార్మినార్,జనవరి 21 ప్రభాతవార్త : విద్యార్థులు నిరంతరం కష్టపడి చదివితే తప్పకుండ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని శాలిబండ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు,రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు చేతన్ సూరి, మాజీ కార్పొరేటర్ పాశం సురేందర్‌లు అన్నారు.ప్రధానమంత్రి ఆదేశాలు మేరకు శాలిబండ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బేలాలోని గీతా హైస్కూల్‌కు చెందిన తొమ్మిది,పదో తరగతుల విద్యార్థులకు పరీక్ష చర్చా కార్యక్రమం జరిగింది.పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు,సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎటువంటి ఒత్తిడికి గురి కాకుండ విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కోరారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని వారు తెలియజేశారు. సమాజంలోని ప్రతీ వ్యక్తి చదువు కోవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు ఎం.కుమార్,దేవిసింగ్,పాశం శైలజ,కరంజయ్,పి.లక్ష్మణ్,వెంకటేష్,విష్ణు వర్దన్ రెడ్డి,సునీల్ తివారీ,రాకేష్,గీతా హైస్కూల్ డైరెక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత చుట్టుప్రక్కల నివాసాల వారికి అన్నదానం



బేగంపేట్ బాధితులకు అన్నదానం చేస్తున్న టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ

గన్‌ఫౌండ్రి, జనవరి 21 ప్రభాతవార్త: బేగంపేట్‌లో జరిగి భారీ అగ్ని ప్రమాదానికి చుట్టుప్రక్కల నివాసాల వారికి అసద్ అన్వార్, మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులుతెలంగాణ నాన్‌గజిటెడ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో 200 కుటుంబాలకు శాఖాహార భోజన సదు పాయం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సికింద్రాబాద్ మండల రెవెన్యూ అధికారిణి శైలజ,జిల్లా కార్యదర్శి ఎస్.వి క్రమ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఉమర్‌ఖాన్,కె.శ్రీనివాస్,సభ్యులు బి.శంకర్,శ్రీధర్,మహమ్మద వహిద్, శివకుమార్,ముస్తాఫా, చావుస్, వైధిక్‌శాస్త్రి పాల్గొన్నారు.



నగరంలో జరిగిన ఓ ఫ్యాషన్ కార్యక్రమంలో పాల్గొన్న మోడల్స్



దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హెల్తీ బేబీషో కార్యక్రమంలో భాగంగా శాంతినగర్‌లో 13నెలల చిన్నారులకు కిట్స్, సర్టిఫికెట్లు అందజేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, నగర మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి

## బాలాజీ ఆలయంలో అన్నదానం



అల్వాల్, జనవరి 21 ప్రభాతవార్త: దేవుని అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర ఆలయంలో శనివారం అన్నదానం జరిగింది. కుసుగుండ్ల చంద్రారెడ్డి జ్ఞాపకార్థం తనయుడు మల్లారెడ్డి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ వంశ పారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైయించార్‌తో పాటుగా సురేందర్ రెడ్డి గోపాల్ రెడ్డి శివరామ క్రిష్ణ రామారావు మంజుల తదితరులు పాల్గొన్నారు.

## దేవర కరుణాకర్ సేవలు మరువలేనివి



దేవర కరుణాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన స్థానిక నాయకులు

మెహిదీపట్నం, జనవరి 21, ప్రభాతవార్త : బీజేపీ సీనియర్ నాయకలు, గుడిమల్కాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవర కరుణాకర్ సంతాప కార్యక్రమాన్ని శనివారం గుడిమల్కాపూర్ లోని శ్రీ కృష్ణభవన్‌లో కార్వాన్ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్, బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ జీవన్‌సింగ్, తెలంగాణ కుల సంఘాల ఐక్యవేధిక అధ్యక్షులు కాటం నర్సింహ్మా యాదవ్, కార్వాన్ యాదవ సంఘం అధ్యక్షులు బోడి అశోక్ కుమార్ యాదవ్‌లు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అ కార్యక్రమంలో బీజేపీ కార్వాన్ నియోజకవర్గ సీనియర్ నాయకులు దేవర శ్రీనివాస్, కార్వాన్ యాదవ సంఘం ప్రతినిధులు బోడి అన్ను యాదవ్, జి. సందేశ్ యదవ్, వాసుదేవ్ యాదవ్, భద్రయ్య యదవ్, ప్రేమ్‌కుమార్ యాదవ్, రాజ గోపాల్ యాదవ్, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వందలాది మందికి అన్నదానం



బాపూజీ నగర్‌లో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, జనవరి 21 ప్రభాతవార్త: అమావాస్యను పురస్కరించుకొని శనివారం కంటోన్మెంట్ 1వవార్డు బాపూజీ నగర్‌లోని శ్రీదేవీ నల్లపోచమ్మ దేవాలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ ప్రతి నెల అమావాస్య రోజున ఆలయ ప్రాంగణంలో వందలాది మందికి అన్నదానం కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు అజిత్, నర్సింహ్మా, రామారావు, దుర్గయ్య, భానుక శివ, ప్రేమ్, రాము గౌడ్, శశిధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి : కార్పొరేటర్ దొడ్ల



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 21, ప్రభాతవార్త : ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని బెల్లంకొండ సమీపంలో జరుగుతున్న స్మశానవాటిక అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండలో గల ముస్లిం స్మశానవాటికలో కోటి యాభై లక్షల రూపాయల అంచనా వ్యయంతో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం పరిశీలించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ మాట్లాడుతూ బొందలగడ్డ సుందరీకరణ పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, పోశెట్టి గౌడ్, ఫజల్, ఇస్మాయిల్, ఏఈ శ్రావణి, వర్క్ ఇన్స్‌పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీలకు ఉచిత బస్సు ఏర్పాటు చేయడం అభినందనీయం



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న బాలానగర్ డీసీపీ సందీప్

జీడిమెట్ల, జనవరి21 ప్రభాతవార్త: సమాజంలో ప్రజలకు కావలసిన అవసరాలను గ్రహించి సహాయం చేసేవారు గొప్ప వారని బాలానగర్‌జోన్ డీసీపీ సందీప్ అన్నారు. జీడిమెట్ల ఫేజ్-5లోని వెస్ట్రో సాల్వెంట్ పరిశ్రమలో ఫ్రీ షటిల్ బస్ ఫర్ ఉమెన్ కార్యక్రమంలో భాగంగా శనివారం డీసీపీ సందీప్ ఉచిత బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ సందీప్ మాట్లాడుతూ స్త్రీల అవసరాలను, వారి రక్షణను దృష్టిలో ఉంచుకొని ఉచిత బస్సును ఏర్పాటు చేయడం అభినందనీయమని పరిశ్రమ యాజమాన్యాన్ని ప్రశంసించారు. అంతేకాకుండా ఉచిత బస్సు సర్వీసుతో పాటు ప్రతి నెల రూ.2లక్షలు అందించేందుకు ముందుకు వచ్చిన వెస్ట్రో సాల్వెంట్ మేనేజింగ్ డైరెక్టర్ రామసుబ్బారెడ్డి కుమారులు హారీష్,కిరణ్, రామసుబ్బారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రెటరీ జనరల్ ఏదుల కృష్ణ, కౌన్సిలర్ మెంబర్ జ్యోత్స్న, వెస్ట్రో డైరెక్టర్ రామసుబ్బారెడ్డి, టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డికాలేజీ విద్యార్థినులకు ఆత్మరక్షణ శిక్షణ తరగతులు



రెడ్డి ఉమెన్స్ కాలేజీ విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ కోర్సు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న డాక్టర్ అచ్యుతాదేవి, చిత్రంలో జీవిఆర్ కరాటే అకాడమి డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్.గోపాల్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, జనవరి 21 ప్రభాతవార్త : రాజా బహూదూర్ వెంకటరామిరెడ్డి మహిళా కళాశాలలో నెల రోజుల పాటు ఆత్మరక్షణ శిక్షణ తరగతులు నిర్వహించి వారిలో నిష్ణాతులైన విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ కోర్సు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. జీవిఆర్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అచ్యుతాదేవి విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఆడపిల్లకు ఇటువంటి ఆత్మరక్షణ శిక్షణ చాలా అవసరమన్నారు. ఈ శిక్షణ నేర్చుకున్న వారికి మనోధైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ ఆధునిక ప్రపంచంలో పోటీతత్వాన్ని ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవిఆర్ కరాటే అకాడమి డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్.గోపాల్‌రెడ్డి, సెల్ఫ్ డిఫెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అమృతారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ చిత్ర తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : మద్దెర్ల శ్యామ్ సుందర్

అడ్డగుట్ట, జనవరి 21 ప్రభాతవార్త: మురికివాడల్లో నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని బిజెపి సీనియర్ నాయకుడు మద్దెర్ల శ్యామ్ సుందర్ తెలిపారు. శనివారం అడ్డగుట్టలో బిజెపి నేత మద్దెర్ల శ్యామ్ ఎసుందర్, బిజెపి మెడికల్ సెల్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్యపరీక్షలు చేయించుకున్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్యామ్ ఎసుందర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను గ్రేటర్‌లోని అన్ని బస్తీలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మెడికల్ సెల్ ఇన్‌ఛార్జి డాక్టర్ సురేందర్, అడ్డగుట్టకు చెందిన బిజెపి నాయకులు మంద అశ్విని సురేశ్, సాయిబాబా, నరేందర్, నర్సింగ్, ఉదయ్ యాదవ్, ఆర్.నందు, జి.హంసరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణులకు ఆరోగ్యం ఆనందాన్ని ప్రసాదించేశక్తి సంగీతానికే ఉంది

తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాష్



సత్కారగ్రహీతలతో ప్రకాష్, దీపికారెడ్డి, మామిడిహరికృష్ణ తదితర అతిథులు

రవీంద్రభారతి, జనవరి 21 ప్రభాతవార్త : మనుషులు, పశుపక్షాదులకు ఆరోగ్యం, ఆనందాన్ని ప్రసాదించే శక్తి కేవలం సంగీతానికి ఉందని, అందుకే సంగీతాన్ని పాఠశాల నుండి కళాశాలల స్థాయి వరకు విద్యార్థులకు పరిచయంచేసి ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాష్ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రఖ్యాతనర్తకి, నాట్యగురువు దీపికారెడ్డిని తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలిగా సరైన పదవిలో నియమించారని, కళలపట్ల ఆయనకున్న ఆదరణకు నిదర్శనమని దీపికారెడ్డి కళలకు చేస్తున్న కృషిని అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, సంగీత నాటక అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో దీపికారెడ్డి నేతృత్వంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మూడురోజులపాటు ప్రతీరోజూ రాత్రి 6గంటల నుండి నిర్వహిస్తున్న సుస్వరరాగోత్సవం-2023లో రెండవరోజు కార్యక్రమంలో అతిథులుగా డా. మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొని ఈనాటి సుస్వర రాగోత్సవం సంగీత కార్యక్రమాల్లో పాల్గొన్న సంగీత విద్వాంసురాలు హరిప్రియ, గాత్రసంగీత విదుషీమణి శ్వేతప్రసాద్, రంజని శివకుమార్ సిద్దారెడ్డి, వయోలిన్ విద్వాంసుడు అశోక్ జి.గుర్జాలేలు ఆహుతులకు సంధ్యారాగ గానామృతాన్నిబోలి మధురానుభూతులను కల్పించిన వారిని ఘనంగా సత్కరించి జ్ఞాపికలను ప్రదానం చేశారు. ఆదివారం మూడవరోజు సుస్వర రాగోత్సవం చివరిరోజు ఉదయం 10గంటల నుండి విద్వాంసులు ఈమని లలితాకృష్ణ, డి.ఎస్.వి.శాస్త్రి, జైవంత్ నాయుడు, సంగీత సిస్టర్స్ రాజ్యలక్ష్మి సంగీతకళల ఉదయరాగం ఉంటుందని, ఈ ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తదితర ప్రముఖులు విచ్చేయనున్నట్లు దీపికారెడ్డి పేర్కొన్నారు.

## బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు హిందూ సామ్రాజ్యవాద కార్పోరేట్ల ఏజెంట్లు

జాతీయ ప్రజాస్వామిక లౌకిక కూటమి ఆరోపణ

సైఫాబాద్, జనవరి 21 ప్రభాతవార్త: బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు హిందూ సామ్రాజ్యవాద పెట్టుబడిదారుల ఏజెంటేనని జాతీయ ప్రజాస్వామిక లౌకిక కూటమి (ఎన్‌డిఎస్ఎఫ్) జాతీయ కన్వీనర్ వడ్లమూరి కృష్ణస్వరూప్, మీడియా విభాగం ఇన్‌ఛార్జి చెక్క శ్యామ్ ఆరోపించారు. శనివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశాన్ని, దేశ సంపదను కార్పోరేట్ పెట్టుబడి వ్యాపార వర్గాలకు ధారదత్తం చేసిన దేశ ద్రోహులని ఆరోపించారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తామంటే తామే ప్రజలకు రాజకీయ ప్రత్యామ్నాయం అంటూ ప్రకటించడం అవాస్తవమన్నారు. ఈ దేశంలో మేజారిటి ప్రజలైన దళిత బహుజనులకు రాజకీయ ప్రత్యామ్నాయం కాదని స్పష్టం చేశారు. రెండు తోడు దొంగలేనన్నారు. బాధిత, పీడిత, శ్రామిక సమాజానికి దళిత బహుజన ప్రజాస్వామిక లౌకిక సోషలిస్ట్ రాజకీయ శక్తులే నిజమైన ప్రత్యామ్నాయమని వారు ప్రకటించారు. పార్లమెంట్‌లో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన వివిధ రకాల ప్రైవేటికరణ విధానాలకు, వివిధ బిల్లులకు ఓట్లు వేసి మోదీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి అనుకూలంగా ఓటువేసి బయట బిజెపిపై పోరాటం చేస్తున్నామంటూ కెసిఆర్, కేజ్రీవాల్, వై.ఎస్.జగన్, అఖిలేష్, సిపిఐ, సిపిఎం, బిఎస్‌పి తదితర దోపిడీ మనువాద పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని వారు ఆరోపించారు.

## మనస్తత్వ శాస్త్ర ప్రాధాన్యాన్ని సమాజం గుర్తించాలి



డైరీని ఆవిష్కరిస్తున్న మోతుకూరి రాంచందర్

సైఫాబాద్, జనవరి21 ప్రభాతవార్త: సైకాలజిస్టులు తమ సేవలు సమాజానికి అత్యంత అవసరమని తమ సేవల ద్వారా సమాజానికి మేలు చేయాలని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ చెప్పారు. నేటి ప్రపంచీకరణ, కంప్యూటర్ యుగంలో మానవుడు అనేక వత్తిళ్ళ మధ్య జీవితాన్ని గడుపుతున్నారని, అయితే కొందరి జీవితాలు అర్థాంతరంగా ముగుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో సైకాలజిస్ట్‌లు మానవుల్లోని మానసిక వత్తిడిని తగ్గించేందుకు తగు సూచనలు, సలహాలు ఇచ్చి జీవన ప్రమాణాలను పెంచాలని సూచించారు. శనివారం హిమాయత్‌నగర్‌లో అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సైకాలజిస్ట్‌లు తమ వృత్తిపట్ల అంకితాభావంతో పని చేయాలని తమను సమాజం గుర్తించేలా సరైన ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని ఆయన సూచించారు. మానసిక ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతను ఇవ్వాలని ఇందుకు ప్రతి ఒక్కరూ శారీరక వ్యాయమాలు, యోగాలను జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు వెంపటి రాజు, శ్రీపూజ, సుధాకర్, అలియా, పర్వీన్ రహమత్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



కల్యాణలక్ష్మీ చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

నిజాంపేట్, జనవరి21 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధికి చెందిన సుమారు 21మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. తెలంగాణ ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మీ ఒక వరం లాంటిదని, ఆడపిల్లల పెళ్ళి చేయడానికి తల్లిదండ్రులు ఎంతో బాధపడేవారిని కానీ ఇప్పుడు కళ్యాణలక్ష్మీ పథకం వారికి కొండంత ధైర్యాన్నిస్తుందన్నారు. ఈ పథకంలో భాగంగా నిజాంపేట్‌కు చెందిన 21మంది లబ్ధిదారులకు 21.02లక్షల రూపాయలు విలువ చేసే కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, ఇంఛార్జి కమిషనర్ రామకృష్ణారావు, ఎమ్మార్వో సురేందర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎంసీ సిబ్బంది, స్థానికులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎవరైనా దౌర్జన్యం చేస్తే ఉపక్షించేది లేదు



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి వినతి పత్రం అందచేస్తున్న బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్

గోషామహల్, జనవరి 21 ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గంలో చిరు వ్యాపారులు చేసుకుని జీవనోపాధి పొందుతున్న వారి నుంచి మాముళ్ల ఇవ్వాలని బెదిరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా పోలీసులను ఆదేశించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. శనివారం గౌలిగూడ సిబిఎస్ పరిసర ప్రాంతాలల్లో చిరువ్యాపారులు,ట్రావెల్స్,వాహనాలు,చిన్నచితక వ్యాపారులు చేసుకుంటున్న వారిపై కొందరు వ్యక్తులు మాముళ్లు ఇవ్వాలని,లేకపోతే పార్ట్‌నర్ షిపు ఇవ్వాలని భయ బ్రాంత్రులకు గురి చేయడంతో బిఆర్ఎస్ నాయకుల ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి సమస్యను విన్నవించారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ స్పందించి పోలీసు అధికారులతో మాట్లాడుతానని వారికి హామి ఇచ్చారు. స్థానిక వ్యాపారులు మంత్రి తలసానికి ధాన్యవాదాలు తెలిపారు. అధికారులు కూడా ఇలాంటి పేదారిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే నిజనిజాలు తెలుసుకుని చర్యలు తీసుకోవాలని ఆనంద్‌కుమార్‌గౌడ్ కోరారు.కుటుంబ పోషణ కోసం రోజంతా కష్టపడేవారిపై ఎవరైనా దౌర్జన్యం చేస్తే ఉపక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నరేష్‌గౌడ్, బాధితులు బాలకిషన్,వెంకటస్వామి,రమేష్,అరుణ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎసిపి శంకర్‌రాజు

చిక్కడపల్లి, జనవరి 21 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏసీపీ జి.శంకర్‌రాజు అన్నారు. ప్రమాదాలను నిరోధించడంలో యువత ప్రముఖ పాత్రపోషించాలని ఆయన సూచించారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి శంకర్‌రాజు ప్రసంగించారు. విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న నగరంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ట్రాఫిక్ సమస్యలకు చెక్‌పెట్టవచ్చని, తద్వారా ప్రమాదాలు తగ్గుతాయన్నారు.

## దళిత, గిరిజన ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

### టిపిసీసీ సభ్యులు డా.సత్యం శ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 21, ప్రభాతవార్త : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో దళిత గిరిజన ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని టీపీసీసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సత్యంశ్రీ రంగం పిలుపునిచ్చారు. జనవరి 22 బిజినపల్లి, నాగర్‌కర్నూల్‌లో జరగబోయే సభకు పెద్దఎత్తున కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి దళిత సోదరులు తరలిరావాలని పిలుపునిచ్చారు. మొన్న నేరేళ్ళలో నిన్న ఖమ్మంలో, నేడు నాగర్ కర్నూల్‌లో దళితులపై అడుగడుగునా దాడులు తెర వెనుక అధికారపు నీడలు దళితులు, గిరిజనుల మీద జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామన్నారు. దీన్ని ప్రభుత్వమే దగ్గరుండి చేస్తుందని ఒకవైపు దళితులను ఉద్ధరిస్తామని చెబుతూ మరో పక్క దళితుల మీద దాడులు జరుగుతున్నాయని, దళితులు అవమానాలకు గురి అవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దళితుల హక్కులపైన ఎప్పుడు పోరాటం చేస్తుందని శ్రీరంగం పేర్కొన్నారు.

## కళలకు వయస్సుతో నిమిత్తం లేదు

### ఆచార్య ఎస్వీ.సత్యనారాయణ



సత్కరిస్తున్న పూర్వ వైస్‌చాన్సలర్ ఆచార్య ఎస్వీ.సత్యనారాయణ

చిక్కడపల్లి, జనవరి 21 ప్రభాతవార్త: కళలకు వయస్సుతో నిమిత్తం లేదని, మనసు ప్రధానమని తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంత వైస్‌చాన్సలర్ ఆచార్య ఎస్వీ.సత్యనారాయణ అన్నారు. త్యాగరాయ గానసభలో ప్రేమ ఆర్ట్ అసోసియేషన్, శృతిలయ మ్యూజిక్ సంస్థ వార్షికోత్సవాలను పురస్కరించుకుని వృద్ధ కళాకారులు హింది తెలుగు సినిమాలు, కథక్ నృత్యంతో సందడి చేశారు. ఆచార్య ఎస్వీ.సత్యనారాయణ పాల్గొని వివిధ ప్రతిభావంతులను సత్కరించారు. నేజాతి స్వాగతం పలుకగా సభలో గాయనీ కామేశ్వరి, ఎస్.కె.బాబు, బ్రహ్మానందం, డేనియేల్, జయన్న తదితరులు పాల్గొన్నారు.

## అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : శ్రీగణేష్



బోయిన్‌పల్లి కట్టమైసమ్మ దేవాలయం వద్ద అన్నదానం చేస్తున్న శ్రీగణేష్ తదితరులు

అడ్డగుట్ట, జనవరి 21 ప్రభాతవార్త: ఆకలి మంటలతో అలమటిస్తున్న పేద ప్రజలకు అన్నదానం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు ఎన్.శ్రీగణేష్ తెలిపారు. అమావాస్యను పురస్కరించుకొని బోయిన్‌పల్లి కట్ట మైసమ్మ ఆలయం వద్ద ఆలయ నిర్వాహకులు జాజుల క్రాంతి, జాజుల సాయిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు,పేదలకు అన్నదానం చేశారు.

## చెరువుల సుందరీకరణ, లింకు రోడ్ల అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నిజాంపేట్, జనవరి 21 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లింకు రోడ్లు, చెరువుల అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు మంజూరైన నిధులతో లింకు రోడ్ల పనులు త్వరగాపూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అదే విధంగా చెరువుల సుందరీకరణలో భాగంగా బైరం చెరువు, తుర్కచెరువుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి,డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, ఇంఛార్జి కమిషనర్ రామకృష్ణారావు, ఎన్ఎంసీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన కార్పొరేటర్

జీడిమెట్ల,జనవరి21 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధి సూరారం కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న భోజనాలను పరిశీలించారు. అదే విధంగా వంటకు ఉపయోగించే సరుకులు, కూరగాయల నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న కార్పొరేటర్ హేమలత

## వాకర్స్ ఇంటర్నేషనల్ విస్తరణకు కృషి చేసిన వ్యక్తి ఆల్వార్‌దాస్

చిక్కడపల్లి, జనవరి 21 ప్రభాతవార్త: వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆల్వార్‌దాస్ వర్ధంతి కార్యక్రమం వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కోఆర్డినేటర్, సిల్వర్ డోనార్ ఎస్.మురళికృష్ణ ఆధ్వర్యంలో జరిగింది.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, L.B. నగర్, సర్కిల్-4, కార్యాలయం, MRO కార్యాలయం ప్రక్కన, సరూర్‌నగర్, హైదరాబాద్
కొటేషన్ ప్రకటన
నం. EE/LBNR/LBNZ/5/2022-23, తేది: 20.01.2023
దిగువ సంతకందారునికి 24.01.2023న లేదా ముందుగా స్వీకరించేటట్లుగా పేరొందిన సంస్థల నుండి సీల్డు కొటేషన్‌లు కోరబడుతున్నవి. ఆ తేదీన మ.3.00 గం.వరకు. స్వీకరింపబడిన కొటేషన్ అదే రోజు సా.4.00 గం.వద్ద తెరువబడును. ఇతర వివరాలు కార్యాలయవేళలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుండి పొందవచ్చును. క్ర.సం.1, ఐటమ్ యొక్క వివరణ: D1 కవర్లు, 900mm x 900mm సైజు D1 జల్లి (ఫ్రేమ్-150 కెజితో, అన్ని మెటీరియల్స్ ధర మరియు రవాణా, లేబర్ చార్జీలు క్యూరింగ్ మొ॥వని అన్నీ కలిపి. వాటి సరఫరా, ఐట్వాడా మరియు ఫిక్సింగ్. పరిమాణం-1. యూనిట్: ఒక్కొక్కటి. మొత్తం: నిబంధనలు: 1) పైన పేర్కొన్న తేది 24.01.2023న కొటేషన్‌ల స్వీకరణ. మరియు EE, GHMC, L.B. నగర్, సర్కిల్-4 EE కార్యాలయంలో సా.4.00 గం. తెరువబడును 2) GHMC, L.B. నగర్ ఎటువంటి కారణం వ్యక్తీకరించవలసిన అవసరం లేకుండానే కొటేషన్‌లు రద్దు రిజర్వు హక్కు కలిగి ఉన్నారు. సంబంధిత అధికారి చిరునామా పైన పేర్కొనబడింది.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ L.B. నగర్, సర్కిల్-4, GHMC
DIPR.No.11700-PP/CL/Advt/1/2022-23, తేది: 21.01.2023



IN THE COURT OF THE HON'BLE
III ADDL. DIST. JUDGE
AT SANGAREDDY
O.S.No. 25 of 2021
Between:
M/s Innovative Engineers ...Plaintiffs
AND
A. Buchi Reddy ...Defendant
To
A. Buchi Reddy S/o A. Laxma Reddy, Aged about 55 years, Occ: Agriculture, R/o Flat No.202, Neeraja Apartments, Trimurthy Colony, Mahindra Hills, Secunderabad.
NOTICE
Whereas the Plaintiffs filed the above suit against you. The case i.e. OS No.25 of 2021 and also IA No.135 of 2021 in Os No.25 of 2021 is posted on 06.02.2023 for your appearance before the said court on the said date at 10.30 a.m. If you fails to appear on the said date and time before the said Court the case will be decided as per law.
//BY ORDER OF THE COURT//
K. KRISHNA RAO,
CH. RAJ KUMAR
Advocates
H.No.5-2-19, Near New Bus Stand, Sangareddy (T & Dist.),
Ph: 08455-276221, Cell: 98491 38580








PUBLIC NOTICE
General public are hereby informed that my clients Mohammed Sadiq S/o Mohammed Abdul Rasheed, Aged about: 44 years, Occ: Business, R/o H.No.12-5-32/15/2, South Lallaguda, Opposite: Bachpan School, Tarnaka, Secunderabad, Hyderabad-500017 and Smt. Sirisha Chimakurti D/o Sitaramaiah, Aged about: 45 years, Occ: Business, R/o Plot No.15, GVR Enclave, Sailent Avenue, Dammaiguda, Nagaram, Keesara Mandal, Medchal Malkajgiri District entered into Agreement of Sale with the Vendors 1) Morgu Dhsharatha S/o Late Morgu Kistaiah, Aged about: 33 years, Occ: Business, R/o H.No.5-54, Keesara Village and Mandal, Medchal Malkajgiri District 2) Panduga Raju S/o Late Panduga Narshima, Aged about: 32 years, Occ: Business, H.No. 4-60, Keesara Village and Mandal Medchal Malkajgiri District 3) Morgu Bhagyamma W/o Late M. Balaiah, Aged about: 49 years, Occ: House Wife, R/o H.No.5-112, Keesara Village and Mandal, Medchal Malkajgiri District 4) Pandru Satyamma W/o Late Pandru Yadaiah, Aged about: 60 years, Occ: House Wife R/o H.No.5-56, Keesara Village and Mandal Medchal Malkajgiri District on 19.01.2023 for all that the Agricultural Land, in Old Survey No: 348, New Survey No.182/అ, 182/A/ఉ, 182/A/ ఈ, 182/ఉ, 182/ఉ, 182/ఇ,182/B/ఈ, 182/B/అ, 182/లు, 182/రు, 182/B/ఇ, 182/B/ఈ, 182/B/ఉ, 182/A/అ, 182/A/ఇ, 182/A/ఇ/2, 182/B/ఉ, Total Extent of Ac. 12.34 1/2 Guntas: situated at Keesara Mandal, Dayara Village, Medchal Malkajgiri District and Bounded on North: 100 Feet Wide Main Road, South: Land Survey No.173, 174, 175 Parts, East: Current Sub Station, West: Rice Gowdown. If any person/s having any right, claim, title, interest, what-soever in respect of the said property shall contact the undersigned within 7 days from the date of publication with all relevant documents in support of their claim and any claim made subsequently, will not be entertained and shall deemed to have been waived.
Sd/- J. SRINIVAS, Advocate
H.No.17-705/1, Indira Nehru Nagar, Malkajgiri, Hyderabad-47.
Cell: 9686299867 / 7799088997
Email: cnu198126@gmail.com



IN THE COURT OF HONBLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-Cum-IV ADDL METROPOLITAN MAGISTRATE :: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT L B NAGAR
O.S. NO: 2354 OF 2022
Between:
RADHA KRISHNA KANDUKURI & 2 OTHERS ...Plaintiffs 1 to 3
And
THE MANDAL REVENUE OFFICER MEDIPALLY MANDAL & ALL CONCERNED ...Defendants 1& 2
TO ALL CONCERNED:
That the above named plaintiffs filed the above suit for declaration to declare them as Class-1 Legal Heirs of deceased Late Smt. KANDUKURI PUSHPAVENI who died intestate 24.08.2022 Against you and another, said suit is posted on 08.02.2023 for objections. If any person or persons is /are having any objections may appear before the Hon'ble Court on dtd08.02.2023 at 10:30 AM. Either in person or through an Advocate. Failing which the matter will be decided as per law in your Absence.
SCHEDULE OF PROPERTY: All that the House bearing number 21-132, on plot no.36, in survey no 51/1, admeasuring 120 sq yards or 100.32 sq meters., situated at Chilukanagar Colony, Uppalkalan, Uppalmandal, Medchal-Malkajgiri District (than Rangareddy District), and bounded by :-
North : House on plot no 43
South : House on plot no 31
East : House on plot no 35
West : 20" wide Road
//By Order of the court//
Sd/- Y BHARATH, Advocate
Ho.No: 2-81/59/43 Dwarakanagar phase 1, Chengicherla, Hyderabad 500098, Ph: 9618214652,
Email: ybharath716@gmail.com
Dated: 12.01.2023



PUBLIC NOTICE
That my client Mr. Santhosh Muthyala S/o Mr. Krishna Murthy, Residing at Flat No. 301 Happy Hearts Apartment, Plot No.13 & 14, Raod Number 5, Chandrapuri Colony, LB Nagar, Hyderabad, Telangana-500074 have lost Original Sale Deed bearing No. 12053/2018 dated 13.12.2018 registered before SRO, Shadnagar in respect of Plot bearing No. 25, admeasuring 450 Square Yards in "KANHA SHANTI VANAM-PHASE-2" in survey Nos. 112/60(P), 112/69(P), 112/70(P), 112/98(P), 112/108(P) to 122/113(P) & 107/(P) to 111 (P) situated at Kanha Village and Gram Panchayat (part of erstwhile Chegur Village), Nandigama Mandal, Shadnagar, Ranga Reddy District, While obtaining Xerox at Chandrapuri Colonyon 15.01.2023. If anybody found that document may misuse it therefore, the general Public are hereby informed not to deal with the said property with any person. In spite of this notice if anybody enters any transaction my Clients are not responsible for the same.
MACHERLA SANTHOSH
Advocate
#3-4-759, Ground Floor, Adj. To Rushil's Pharmacy, Opp To Hp Petrol, Barkat Pura Hyderabad-500027
Cell: 8143621720

## సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జనవరి 21 ప్రభాతవార్త:** కాలనీలలో ఉన్న సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్‌లోని చైతన్యపురికాలనీ సమస్యలగురించి కాలనీ అధ్యక్షులు కృష్ణమూర్తి, జాఫర్, కాలనీ సభ్యులతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిసి పలు సమస్యలను గురించి వివరించారు. కాలనీలో రోడ్లు ఇతర సమస్యల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే కొత్త రోడ్‌ను మంజూరు చేశారు. అదేవిధంగా లైబ్రరీ సమస్య, ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించేవిధంగా చర్యలు చేపడతామన్నారు.

## భూదాన, ప్రభుత్వ భూములను కాపాడాలని సిపిఐ నాయకుల వినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న సిపిఐ నాయకులు

**అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 21 ప్రభాతవార్త :** అబ్దుల్లాపూర్‌మెట్‌మండల పరిధిలోని భూదాన, ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ సిపిఐ నాయకులు వినతి పత్రం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి సమర్పించారు. మండల పరిధిలోని 100ఎకరాల ప్రభుత్వ, భూదాన భూములను కాపాడటంలో నియోజకవర్గ పెద్దలుగా చొరవ తీసుకోవాలని, ఆ భూములను అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలుగా కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోల్ రవీంద్రచారి, నాయకులు ముత్యాల యాదిరెడ్డి, పబ్బతి లక్ష్మణ్, హరిసింగ్ నాయక్, దిగోజ్ వేణుగోపాల్‌చారి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాంజనేయస్వామి ఆలయం అభివృద్ధికి కృషి : బండారి లక్ష్మారెడ్డి



శ్రీ బాలాంజనేయస్వామి ఆలయం కరపత్రం అవిష్కరిస్తున్న బిఆర్‌ఎస్ నేత బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, జనవరి 25 ప్రభాతవార్త :** ఉప్పల్ చౌరస్తాలోని శ్రీ బాలాంజనేయస్వామి ఆలయాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని బిఆర్‌ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం బాలాంజనేయస్వామి ఆలయకమిటి పూజారి శ్రీకాంత్‌శర్మ, శామీర్‌పేట వినోద్‌రెడ్డి, బాషపల్లి నిరంజన్‌చారి, మంద చంద్రశేఖర్, బద్దం జ్ఞానేశ్వర్ గౌడ్, రాముగౌడ్ ఆధ్వర్యంలో పలువురు పార్టీ నేతలు బండారి లక్ష్మారెడ్డిని కలిసి ఆలయం క్యాలెండర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని, అందుకు సహకారం అందించాలని కోరారు. దీనికి లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నేతలు ఆకుల మహేందర్, అన్న బాలకృష్ణ, సుక్క కిరణ్, ఏమాండ్ల రాంరెడ్డి, కడిగే శేఖర్, చందు, రావుల నవీన్‌గౌడ్, సతీస్, రాజిరెడ్డి, రోశయ్య, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా అభివృద్ధి పనులు : భాగ్యలక్ష్మి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట,జనవరి 21 ప్రభాతవార్త :**మూసారాంబాగ్ డివిజన్‌లో వేగవంతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని సలీంనగర్‌లో రూ. 5లక్షలతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని పేర్కొన్నారు. డివిజన్‌లో ఇప్పటివరకు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ సిబ్బంది సత్తిరెడ్డి, సతీష్, భగవాన్, నాయకులు మోహన్, గణేష్, మల్లేష్, ప్రణీష్, దినేష్, పంచాక్షరి తదితరులు పాల్గొన్నారు.

## సాహెబ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో పరీక్ష పే చర్చ కార్యక్రమం



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న

**వనస్థలిపురం, జనవరి 21 ప్రభాతవార్త :** బి.యన్.రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పరీక్ష పే చర్చ కార్యక్రమానికి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామరంగారెడ్డి, డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పరీక్షా పే చర్చ అనేది యువకులకు ఒత్తిడి లేని వాతావరణాన్ని సృష్టించడానికి ప్రధాని మోడీ నేతృత్వంలోని ఎగ్జామ్స్ వారియర్‌లో భాగంగా విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకురావడానికి చేసిన ప్రయత్నాల ద్వారా నడపబడుతున్న ఉద్యమమన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం లీలారాణి, మహిళా అర్బన్ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, మహిళానాయకురాళ్లు ఆదిలక్ష్మి, గీతారెడ్డి, అరుణ, నాయకులు అంజన్‌కుమార్ గౌడ్,విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాసశర్మ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 45 లక్షలతో బాక్స్ డ్రైన్ పనులు : ఎమ్మెల్యే మైనంపల్లి



బాక్స్ డ్రైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి

**మల్కాజిగిరి, జనవరి 21 ప్రభాతవార్త :** ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పీవిఎన్ కాలనీలో సెయింట్ ఆన్స్ స్కూల్ సమీపంలో రూ. 45 లక్షలతో బాక్స్ డ్రైన్ పనులను మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్ ప్రేమ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలోనే అదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొన్నారు. నిరసన కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్య, డివిజన్ అధ్యక్షుడు, సత్యమూర్తి, జిఎన్‌వి సతీష్‌కుమార్, రాముయాదవ్, పిట్ల శ్రీనివాస్, బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి : హోంమంత్రి మహమూద్ అలీ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న హోంమంత్రి తదితరులు

**మలక్‌పేట, జనవరి 21 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. నగర మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాముయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మలక్‌పేట నియోజకవర్గ నూతన సంవత్సర క్యాలెండర్‌ను హోంమంత్రి మహమూద్ అలీ, మలక్‌పేట నియోజకవర్గ బిఆర్‌ఎస్ ఇంఛార్జి ఆజం అలీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ భూమేష్, బాబు సుదర్శన్, కామేష్, పగిళ్ల నర్సింగ్, అభిషేకం, రాహుల్, సల్మాన్, నక్క అమరేందర్‌గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలి : శివయాదవ్



మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని సన్మానిస్తున్న శివయాదవ్ తదితరులు

**మలక్‌పేట, జనవరి 21 ప్రభాతవార్త :** కరణ్‌బాగ్ మల్లన్న స్వామి ఆలయాన్ని అభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివయాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు దేవాదాయ, అటవీశాఖా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. తమ విజ్ఞప్తికి మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్, ఉపాధ్యక్షుడు గౌస్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివశంకర మహామాయిదేవి ఆరాధన



కొలువుదీరిన అమ్మవారు

**ఉప్పల్, జనవరి 21 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని శివ శంకర మహామాయి దేవాలయంలో పుష్య మాసం సందర్భంగా శ్రీ మహామాయి దేవి ఆరాధన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటి సభ్యులు ఉప్పోజి బల్వంతచారి, బిక్షపతి, శ్రీను, రాజగోపాల్,విజయ్, పురుషోత్తమ్‌చారి, బ్రహ్మచారి, శ్రీనివాస్, శ్రీదర్, గోపి, ధర్మారెడ్డి, దయాసాగర్‌రెడ్డి, మేకల శిల్పారెడ్డి, ఎం.అంజిరెడ్డి, బజారు జగన్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అమ్మవారి ఆరాధన, అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ప్రతి నెలా అమావాస్య రోజులను అమ్మవారిని పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 29వ తేదీనుండి బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**మలక్‌పేట, జనవరి 21 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29 తేదీనుండి ఫిబ్రవరి 1వ తేదీవరకు తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ ఒపెన్ టోర్నమెంట్‌ను నాగోల్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొరెడ్ల శ్రీనివాసరావు పేర్కొన్నారు. మూసారాంబాగ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అండర్ 13, 15 వయస్సు విభాగాలలో బాల, బాలికలకు సింగిల్స్, డబుల్స్ పోటీలను నాగోల్‌లోని స్కంద బ్యాడ్మింటన్ అకాడమీలో 29న ప్రారంభమవుతాయని, ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపిచంద్, ముఖ్య అతిథిలుగా స్పోర్ట్ అథారిటీ ఛైర్మన్ అంజనేయగౌడ్, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి, కోశాధికారి ఫణిరావు తదితరులు విచ్చేయనున్నారని తెలిపారు. విజేతలకు రూ. 2లక్షల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 27వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వివరాలకు 7788993006లో సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న కూచిపూడి ప్రదర్శనలు



మినీశిల్పారామంలో కళాకారుల కూచిపూడి నాట్య ప్రదర్శనలు

**ఉప్పల్, జనవరి 25 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం అలవి ఆర్ట్స్ మాదూరి విజయ్ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మూషిక వాహన, నాగేంద్ర హరాయా, మహాగణపతిమ్, పలుకే బంగారమాయేనా, ముద్దుగారేయ్ యశోధ, బంటు రీతి కోలు కీర్తన, మహలక్ష్మి నమోస్తుతే, ఏకదంతాయ, సుమనస వంది, ఒకపరికొకపరి తదితర అంశాలను దక్షత, భాను, అరాధ్య, శాన్వి, తన్మయి, అరుషి తదితరులు ప్రదర్శించి మెప్పించారు. శనివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని తెలిపారు.

## క్రీడారంగానికి అధిక ప్రాధాన్యత : ఉప్పల



ఉప్పల శ్రీనివాస్‌గుప్తను సన్మానిస్తున్న దృశ్యం

**ఎల్.బి.నగర్, జనవరి 21 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత లభిస్తుందని రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ బండ్లగూడ వి స్పోర్ట్స్ అకాడమీలో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్–2023 పోటీలను శనివారం ఉప్పల శ్రీనివాస్‌గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఇంటర్ క్లబ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో తెలంగాణలోని పలు జిల్లాలకు చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గ కేంద్రాల్లో స్పోర్ట్స్ స్టేడియంలు కూడా నిర్మిస్తున్నారన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్స హిస్తున్నారని పేర్కొన్నారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఏసిపి జితేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రావు, రమేష్, వెంకట్‌రావు, మానకొండూరు జెడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ప్రభుత్వ కళాశాలలో గ్రామీణాభివృద్ది పథకాలపై సదస్సు



జాతీయ సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ శైలజ, సిబ్బంది.

**నేరెడ్‌మెట్, జనవరి 21 ప్రభాతవార్త:** గ్రామీణ అభివృద్ది పథకాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఐసిఎస్‌ఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజులపాటు ఏర్పాటుచేసిన గ్రామీణాభివృద్ది పథకాలసదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పరిశోధనలకు రీసెర్చ్ ఎంపిరికల్ స్టడీతో చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నాయని, వాటిని ప్రజల్లోకి తీసుకు వెళ్ళి వారికి చైతన్యం కలి ్పంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శైలజ, కన్వీనర్ డాక్టర్ ఎస్. రమేష్, ప్రొఫెసర్ వెంకటరమణ, రమణ, డాక్టర్ చంద్రయ్య, రవీందర్, అకాడమీ కోఆర్డినేటర్ బ్రిజేష్, అధ్యాపక సిబ్బంది, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసిలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలి: బిఎస్‌పి ఇందుమతి



దీక్ష చేస్తున్న బిఎస్‌పి మహిళా కన్వీనర్ ఇందుమతి

**సరూర్‌నగర్, జనవరి 21 ప్రభాతవార్త:** బిసిలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి మహిళా కన్వీనర్ ఇందుమతి డిమాండ్ చేశారు. బిసిల రిజర్వేషన్ల సాధనకోసం బిఎస్‌పిఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద జరిగిన నిరాహార దీక్షకు ఆమె పలువురు నాయకులతో కలిసి తరలివెళ్ళి అక్కడ దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు దేశంలో అధికజనాభాగల బిసిలకు తీరని అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. బిసిల కుల గణన చేసి 52 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని ఆమె అన్నారు.బిసిల రిజర్వేషన్లను సాధించే వరకు బిఎస్‌పి పోరాడుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు అందుగుల సత్యనారాయణ, గుడ్ల శ్రీనివాస్, భాగ్యరాజ్, కట్టెల రాజశేఖర్, అరుణ్‌కుమార్, జ్ఞానేశ్వర్, శ్రీకాంత్, రాజ్‌కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



కర్మన్‌ఘాట్‌లోని డిపిఎస్ స్కూల్‌లో జరిగిన పరీక్షా పే చర్చ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, ఓబిసి మోర్చా మీడియా ప్రతినిధి లింగాల హరిగౌడ్, రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి తదితరులు (ప్రభాతవార్త, సైదాబాద్)

## రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను గాలికి వదిలేసింది : బిజెపి నాయకులు



పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**హయత్‌నగర్, జనవరి 21 ప్రభాతవార్త:** టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యావ్యవస్థను పూర్తిగా అస్తవ్యస్తంగా మార్చారని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన రెడ్డి విమర్శించారు. హయత్‌నగర్‌లోని జడ్పీహెచ్‌ఎస్‌లో బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛఎల్.బి.నగర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలోని చెత్తతో పాటు పిచ్చిమొక్కలను తొలగించారు. మరుగుదొడ్లను, ఇతర మౌళిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆయా పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తోందన్నారు. విద్యాబోధనను పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో విద్యార్థుల సౌకర్యార్థం డైనింగ్ హాలు మంజూరై నెలలు గడుస్తున్నా పనులు పూర్తిచేయలేదన్నారు. 1160 మంది విద్యార్థులున్న పాఠశాలలో 12 టాయిలెట్స్ మాత్రమే ఉన్నాయని, 40మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా 18 మందితో తరగతులు నడిపిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు తరగతులు లేక ఖాళీగా కూర్చుని వెళ్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనేస్పందించి పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు సిబ్బందిని పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కళ్లెం రవీందర్‌రెడ్డి, బండారి భాస్కర్, ఉగాది ఎల్లప్ప, కృష్ణవేణి పాల్గొన్నారు.

## ఘనంగా నాగార్జున మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



వేడుకల్లో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**వనస్థలిపురం, జనవరి 21 ప్రభాతవార్త :** నాగార్జున మోడల్ స్కూల్ 28వ వార్షికోత్సవం బి.డి.గార్డెన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హీరో కార్తికేయ విచ్చేసి మాట్లాడుతూ చిన్నారుల అభిరుచిని, వారిలో దాగిఉన్ననైపుణ్యాలను తల్లిదండ్రులు గుర్తించి వారిని ఆయా రంగాలలో ప్రోత్సహించాలని కోరారు. అనంతరం విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి మాట్లాడుతూ మార్కులు సాధించడానికి జవాబులు బట్టీ పట్టించే విధానం కాకుండా బోధనలో విషయ పరిజ్ఞానానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున ప్రతి ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ జి.రజనీవిఠల్‌రెడ్డి, డైరెక్టర్ లోహితా కార్తికేయరెడ్డి, సీ.ఏ.ఓ శేషారావు, అకాడమిక్ డీన్ రాజశేఖర్, ప్రిన్సిపాల్ పద్మావతి వెంకటరెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు అభినందనీయం : లింగాల



లింగాల నాగేశ్వరరావుకు కంటి పరీక్ష చేస్తున్న వైద్యులు

**ఎల్.బి.నగర్, జనవరి 21 ప్రభాతవార్త:** స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ లింగాల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ మారుతీనగర్ శ్రీప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో నాగేశ్వరరావు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర ప్రాంతాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు మురళీధర్‌రావు, కామేశ్వరరావు, రాయుడు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్ సమస్యలపై బిజెపి నాయకుల పోరుబాట



సమస్యలపై డిసికి వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నేతలు

**ఉప్పల్, జనవరి 21 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం బిజెపి డివిజన్ అధ్యక్షుడు రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పలువురు పార్టీ నేతలు డిసి అరుణకుమారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగినకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గొరిగె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, శామీర్‌పేట ధర్మారెడ్డి, రావుల బాలకృష్ణగౌడ్, డా.మేకల శిల్పారెడ్డి, మార్నెని ఫణీందర్, సింగారం కార్తీక్, తీగ విఠల్‌రావు, గొరిగె వెంకటేష్, జూలూరు శ్రీధర్‌గుప్త, గుండె పుణేందర్, నవీన్‌గౌడ్, అంజిరెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్‌లో గత కొంతకాలంగా ప్రజలు డ్రైనేజీ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పలు ప్రాంతాల్లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, ప్రధాన రహదారిలో కారిడార్ పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని, సమస్యలపై బిజెపి పోరుబాట చేపడుతుందన్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## అనాథ పిల్లల సంక్షేమం హామీని ప్రభుత్వం నెరవేర్చాలని వినతి



మంత్రి సబితారెడ్డికి వినతి పత్రం సమర్పిస్తున్న నాయకులు

**సరూర్‌నగర్, జనవరి 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అనాథ పిల్లల సంక్షేమం, సంరక్షణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు అనాథల హక్కుల కోసం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం వారు మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనాథ పిల్లల సంక్షేమ, సంరక్షణ కోసం గతంలో సిఎం కెసిఆర్ హామీలను ఇచ్చారనీ అయితే అనాథలనుఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. విద్యా, ఉద్యోగం, ఉపాధి, సంక్షేమం, సంరక్షణతోపాటు అనాథ పిల్లలకు గుర్తింపు స్మార్టు కార్డులు, రెసిడెన్షియల్ గురుకులాల్లో విద్యను అందివ్వాలని కోరారు. అనాథలకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని వారన్నారు. గతంలో మంత్రివర్గ ఉప సంఘంలో తీసుకున్న నిర్ణయాలు అమలయ్యేట్లు చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రావుగళ్ళ బాబు మాదిగ, మద్దిలేటి మాదిగ, నర్సింహ , రవి, బొర్ర రవి, రమేష్, జగన్, గణేష్‌ణ, నవీన్, చిన్న, శ్రీనివాస్, ఉపేంద్రలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వికలాంగులకు 5 శాతం రాజకీయ రిజర్వేషన్ పెంచాలి : ఆర్.కృష్ణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య

**ఎల్.బి.నగర్, జనవరి 21 ప్రభాతవార్త:** వికలాంగులకు రాజకీయాలలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. 2004వ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం శనివారం నాగోలు దివ్యాంగుల భవనంలో చైర్మన్ గంగారం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధి సంక్షేమానికి ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన ఎటువంటి మార్పు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాలకు జనాభా ప్రకారం వాటా ఇవ్వాలని సూచించారు. దివ్యాంగులలో తెలివితేటలు, మేధాశక్తి అద్భుతంగా ఉంటుందని వాటిని ఈ దేశ అభ్యున్నతి కోసం వినియోగించాలని సూచించారు. ప్రస్తుతం ఇస్తున్నారు రూ.3వేల పెన్షన్ను రూ.5వేలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. వికలాంగుల బంధు పథకాన్ని ప్రవేశపెట్టిరు రూ.20లక్షలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ, కవిత, పీర్‌భాష, భూపేష్‌సాగర్, రాజ్‌కుమార్, కనకరాజు, ఫిరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు చేపట్టాలని బిఆర్‌ఎస్ నేతల నిరసన



రామంతాపూర్‌లో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్న నాగేశ్వర్‌రావు తదితరులు

**రామంతాపూర్, జనవరి 21 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్‌లో పెండింగ్ పనులు చేపట్టాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్న నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రామంతాపూర్ నెహ్రూనగర్‌లో రూ.57లక్షలతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారని, వీటిని ఇంత వరకు ప్రారంభించలేదని ఆరోపించారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్నపనులు వెంటనే చేపట్టాలని, ప్రజా సమస్యలపై నిరసన కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నేతలు మధుసూధన్‌రెడ్డి, కె.నర్సింగ్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, తూట్ నరసింహా, మనీష్, వెంపటీ శ్రీనివాస్, ప్రశాంత్, ఆలే రమేష్, మహేందర్, రాధా, మంజుల, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



క్యాంపులో పాల్గొన్న రామ్‌చందర్, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

**నేరెడ్‌మెట్, జనవరి 21 ప్రభాతవార్త:** మెగా మెడికల్ క్యాంపులను వినాయక్‌నగర్ డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామ్‌చందర్‌రావు పేర్కొన్నారు. శనివారం వినాయక్‌నగర్ డివిజన్‌లో రోటరీ గ్లోబల్ విజార్డ్స్, మల్లారెడ్డి ఆసుపత్రి సంయుక్తంగా కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ మెగా మెడికల్‌క్యాంపులో డెంటల్, కార్డియో, జనరల్, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. పరీక్షలు నిర్వహించుకున్న సుమారు 200 మందికి ఓపెన్ ఎన్జీవో రమణారెడ్డి ఉచితంగా మందులను పంపిణీ చేసారు. కార్యక్రమంలో బీజెవైయం అధ్యక్షులు భానుప్రకాష్, మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ సదానంద్ గౌడ్, బీజెపి సీనియర్ నాయకులు వడ్డి సుబ్బారావు, జికె హన్మంత్‌రావు, రవి యాదవ్, గోపు రమణారెడ్డి, ఉమా మహేశ్వరి, నర్సింగ్ రావు, బీజెపి డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, రాష్ట్ర నాయకులు రవి యాదవ్, గోపాలక్రిష్ణ, మణిరత్నం, జిల్లా నాయకులు సర్వేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.